

# మనం

## ఖమ్మం

### భద్రాద్రి కొత్తగూడెం-మహబూబాబాద్

ఆదివారం | 15 | అక్టోబర్ | 2023 | పేజీలు : 10


# రాహుల్‌గాంధీతో తుమ్మల భేటి

**రాష్ట్ర, జిల్లా రాజకీయాలపై చర్చ**
**అధిష్టానం ఆదేశాల మేరకు పోటీ**
**మీడియాతో తుమ్మల వెల్లడి**



**ఖమ్మం, అక్టోబర్ 14(మనం బ్యూరో):** మాజీ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీని కలిశారు. తుమ్మల కాంగ్రెస్‌లో చేరిన సమయంలో రాహుల్‌గాంధీని కలువలేకపోయారు. దీంతో కేసీ వేణుగోపాల్ పిలుపు మేరకు ఢిల్లీ చేరుకున్న తుమ్మల రాహుల్ గాంధీతో భేటీ అయ్యారు. రాష్ట్ర రాజకీయాలతో పాటు ఖమ్మం జిల్లాలోని పరిణామాలపై వారిద్దరూ చర్చించుకున్నట్లు తెలుస్తోంది.

**అధిష్టానం ఆదేశం మేరకు పోటీ : తుమ్మల**

అధిష్టానం ఎక్కడ నుండి పోటీ చేయమని ఆదేశిస్తే తాను అక్కడి నుండే బరిలో ఉంటానని తుమ్మల పేర్కొన్నారు. రాహుల్‌గాంధీతో భేటి అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చేందుకు శాయశక్తులా కృషి చేస్తానని తెలిపారు. మా జిల్లాతో పాటు తెలంగాణ రాజకీయాలపై నాకున్న అవగాహన, శక్తి మేరకు రాహుల్‌గాంధీకి వివరించాను. కాంగ్రెస్ విజయం కోసం రేవంత్ పడే కష్టానికి తోడు మేం కూడా చేదోడు వాదోడుగా ఉండి పార్టీ గెలుపు కోసం కృషి చేస్తామని చెప్పినట్లు వెల్లడించారు.

# కాంగ్రెస్ మొదటి జాబితా ఫైనల్

**అధికారికంగా ప్రకటించడమే తరువాయి**
**పాలేరుకు పొంగులేటి - ఖమ్మం తుమ్మల**
**భద్రాచలం పొదెం వీరయ్య - మధిర భట్టి విక్రమార్క**
**సత్తుపల్లి మట్టా రాగమయి**
**వైరాకు రాందాస్ నాయక్- అశ్వారావుపేటకు సున్నం నాగమణి**

**ఖమ్మం, అక్టోబర్ 14(మనం బ్యూరో):** కాంగ్రెస్ మొదటి జాబితాలో ఏడుగురి పేర్లు ఖరారయ్యాయి. అధికారికంగా ప్రకటించడమే మిగలింది. ఖమ్మంలో తుమ్మల పోటీ చేయనున్నారు. పాలేరుకు పొంగులేటి శ్రీనివాసరెడ్డి పేరు ఖరారయింది. సిట్టింగ్ ఎంఎల్‌ఏలు అయిన మధిరకు మల్లు భట్టి విక్రమార్క, భద్రాచలానికి పొదెం వీరయ్య పేర్లు ఫైనల్ అయ్యాయి. అశ్వారావుపేటకు సున్నం నాగమణి, వైరాకు రాందాస్ నాయక్, సత్తుపల్లికి మట్టా రాగమయి పేర్లు ఖరారయ్యాయి. రేపో, మాపో అధికారికంగా పేర్లు ప్రకటించనున్నారు. మిగతా నియోజకవర్గాల్లో కొత్తగూడెం నియోజకవర్గాన్ని సిపిఐకి కేటాయించనున్నటుల తెలిసింది. ఇల్లందుకు కోరం కనకయ్య, పినపాకకు పాయం వెంకటేశ్వర్లు పేర్లు ఖరారు కానున్నాయి.

ఖమ్మం, పాలేరు స్థానాల్లో ఎవరు పోటీ చేయనున్నారనేది దానిపై 2లో..




# ఎంతో అభివృద్ధి చేశా... మరోసారి అవకాశమివ్వండి

**ఆత్మీయ సమ్మేళనంలో పువ్వాడ అజయ్ కుమార్**

**ఖమ్మం, అక్టోబర్ 14(మనం బ్యూరో):** ఖమ్మాన్ని ఎంతో అభివృద్ధి చేశానని, మరోసారి అవకాశం కల్పించాలని బిఆర్ఎస్ అభ్యర్థి పువ్వాడ అజయ్‌కుమార్ పేర్కొన్నారు. ఖమ్మం నగరం 12వ డివిజన్ నందు పులిపాటి ప్రసాద్ అధ్వర్యంలో వారి నివాసంలో ఏర్పాటు చేసిన ఆత్మీయ సమ్మేళనంలో బిఆర్ఎస్ ఖమ్మం నియోజకవర్గ అభ్యర్థి పువ్వాడ అజయ్ కుమార్ పాల్గొని మాట్లాడారు..అతి తక్కువ సమయంలో ఖమ్మం ను అన్ని కోణాల్లో అభివృద్ది చేశానన్నారు. గడచిన నాలుగేళ్లలో ఖమ్మం స్వరూపం పూర్తిగా మారిపోయింది. ఇక్కడి నుండి ఉన్నత చదువుల కోసం ఇతర ప్రదేశాలకు వెళ్లి తిరిగి ఖమ్మం వచ్చిన వారు ఆశ్చర్యాన్ని వ్యక్తపరచటం చూసా..అనేక మంది నాకు స్వయంగా ఫోన్ ద్వారా చెప్పిన వారు అనేక మంది ఉన్నారు.. అప్పుడు నేను చాలా సంతోషపడ్డా.. ఇదంత ఒక్క రోజులో సాధ్యం కాలేదు. ప్రణాళికా బద్దంగా చేయడం ద్వారానే సాధ్యమైందన్నారు. ఏదైన ఒక్కరోజులో సాధ్యపడదు. మంత్రి కేటిఆర్‌కి నా ఆలోచనలు చెప్పినపుడు నువు ముందుకు 2లో..

# బీజేపి, బీఆర్ఎస్ పార్టీలను సాగనంపుదాం

**వచ్చే ఎన్నికల్లో గెలుపోటములు**
**శాసించేది కమ్యూనిస్టులే**
**రాష్ట్రంలో కుటుంబ పార్టీకి చరమగీతం పాడాలి**
**కొత్తగూడెం నియోజకవర్గం నుంచి**
**పోటీలో ఉంటాం**
**ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి**
**పది స్థానాలు గెలిచి తీరుతాం**
**సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు**




**పాల్వంచ, అక్టోబర్ 14 (మనం న్యూస్) :** దేశ సమగ్రత, సమైఖ్యతకు విఘాతం కలిగించే బిజేపిని, ఆ బిజేపితో చీకటి ఒప్పందాలు చేసుకుంటున్న బిఆర్ఎస్ లను గద్దె దింపేందుకు ప్రజా స్వామిక లౌకిక శక్తులు ఏకం కావాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు పేర్కొన్నారు. స్థానిక చంద్ర రాజేశ్వరరావు భవన్ లో శనివారం జరిగిన పార్టీ జిల్లా విస్తృత కౌన్సిల్ సమావేశానికి ఆయన ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. మతోన్మాదం పేరుతో దేశాన్ని విచ్చిన్నం చేసేందుకు ఆర్ఎస్ఎస్ అదేశాలను బిజెపి అనుసరిస్తూ ప్రజల మధ్య చిచ్చు పెడుతూ, రాముని పేరు జపిస్తూ రాక్షస పాలన సాగుస్తున్నారని విమర్శించారు. రానున్న రోజుల్లో బిజేపి ఆగడాలకు అడ్డుకట్ట వేయకుంటే దేశం అదోగతిపాలవుతుందని అన్నారు. దేశవ్యాప్తంగా బిజేపికి వ్యతిరేకంగా పనిచేస్తున్న అన్ని శక్తులను కలుపుకుని బిజేపిని, రాష్ట్రంలోనూ అదే తరహాలో బిఆర్ఎసు గద్దె దించేంత వరకు విశ్రమించేది లేదన్నారు. రాజ్యాంగ పరమైన పాలన సాగాలి కానీ సొంత ఎజెండాను ప్రజలపై రుద్ది పరిపాలిస్తే చూస్తూ ఊరుకోమన్నారు. దేశంలో ధరలు నానాటికీ పైపైకి పోతున్నాయని, వాటిని అదుపుచేయడంలో మోడి విఫలమయ్యారన్నారు. గ్యాస్, పెట్రోల్, డీజిల్, నిత్యవసరాల ధరలతో సామాన్యుడు మనుగడ సాగించే పరిస్థితి లేదని, దీనికి పాలకుల విధానాలే కారణం అన్నారు. ప్రజలను మోసం చేయడంలో, మాటల గారడితో ప్రజలను మభ్యపెట్టడంలో కేసీఆర్ దిట్ట అని, వివిధ పథకాల పేరుతో రాష్ట్ర ప్రజలను కేసీఆర్ ఘోరంగా మోసం చేశాడన్నారు. దళితబంధు, బిసి బందు, మైనార్టీ బంధు, డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు, గృహలక్ష్మి పథకం, ఉద్యోగ నోటిఫికేషన్లకు కేసీఆర్ కు గడిచిన ఐదేడ్లలో గుర్తుకు రాలేదా అని ప్రశ్నించారు. బిఆర్ఎస్ ప్రవేశపెట్టి ఏ పథకమూ పూర్తి స్థాయిలో అమలు చేయలేక చతికలపడిందని, ఎన్నికల కోడ్ అమల్లోకి రావడంతో ఈ పథకాలకు అర్హులైన పేదల నిండా మంచాడని విమర్శించారు. రాష్ట్రంలో కుటుంబపాలన సాగుతోందని, మంత్రులు, ఎమ్మెల్యేలు ఉత్సవ విగ్రహాలుగా మారారేగాని ప్రజల పక్షాన ప్రశ్నించే నాధుడే కరువయ్యాడని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రజల సంక్షేమాన్ని విస్మరించి, ఉద్యోగులను గీసపెడుతూ, ఇచ్చిన హామీలను అమలు చేయని కేసీఆర్ పాలన ఈ రాష్ట్రానికి అవసరమా అని ప్రశ్నించారు. రాష్ట్రంలో గెలుపోటములు శాసించే శక్తి కమ్యూనిస్టులకు ఉందని, రానున్న ఎన్నికల్లో కమ్యూనిస్టులు కాంగ్రెస్ కలిసి పోటీ చేయబోతున్నాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పదికి పది 2లో..

# గ్లోబల్ రెయిన్‌లో అంబరాన్నంటిన బతుకమ్మ సంబురం

## ఉత్సాహంగా పాల్గొన్న చిన్నారులు..



**కూసుమంచి,అక్టోబర్ 14(మనం న్యూస్)** : కూసుమంచి మండల కేంద్రంలోని గ్లోబల్ రెయిన్ పాఠశాలలో శనివారం నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. పాఠశాల పూలవనంలా మారింది. అంబరం నుంచి సంబురంగా అవని మీదికి వంగిన పూల సింగిడిని తలపించింది. రంగురంగుల పూల హంగులతో బతుకమ్మ వికసించింది. చిన్నారులు సంప్రదాయ వస్త్రధారణలో తీరొక్క పూలతో అందమైన బతుకమ్మలను పేర్చారు. తంగేడు, గునుగు, టేకు, గుమ్మడి, కలువ, బంతిపూలతో బతుకమ్మలను తయారు చేసి గౌరమ్మతో పూజించారు. విద్యార్థులు కూసుమంచి సెంటర్ లో కోలాటాలు ఆడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ నృత్యాలు చేశారు. చిన్నారులు బతుకమ్మ చుట్టూ సీతాకోకచిలుకల్లా తిరుగుతూ లయబద్ధంగా నృత్యాలు అందరిని అలరించాయి. విద్యార్థులు ఉపాధ్యాయులతో కలిసి బతుకమ్మల చుట్టూ తిరుగుతూ ఆడి పాడి సందడి చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కూసుమంచి గ్రామ సర్పంచ్ చెన్న మోహన్ విచ్చేశారు. ఆయన మాట్లాడుతూ గ్లోబల్ రెయిన్ బో పాఠశాల అంటేనే మతసామరస్యానికి, క్రమశిక్షణకు, ఉత్తమ విద్యకు మారుపేరని పాఠశాల కరస్పాండెంట్ ను కొనియాడారు.విశిష్ట అతిథిగా హాజరైన ఎంపీటీసీ మాదాసు ఉపేందర్ మాట్లాడుతూ.. దేశంలోనే పూలను పూజించి,



ప్రకృతిని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని.. ఎంగిలి పూల బతుకమ్మతో మొదలై తొమ్మిది రోజుల పాటు జరుపుకునే ఈ గొప్ప పండుగ సందర్భంగా ఆడబిడ్డలందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ ఎండీ ఎర్షాద్ అహ్మద్ మాట్లాడుతూ అందమైన రంగురంగల పూలతో ప్రకృతిలో మమేకమై పేర్చే పూల పండగ బతుకమ్మ అని, దీనిని పండగల మాత్రమే కాకుండా శాస్త్రీయ పరంగా కూడా పూలలో దాగి ఉన్న ఔషధ గుణాలు అన్ని నీటిలోని కాలుష్యాన్ని తొలగించి మంచి ఆరోగ్యాన్ని ప్రసాదిస్తాయని విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల అకడమిక్ డైరెక్టర్ ఇంతియాజ్ అహ్మద్ , పాఠశాల ఇంచార్జ్ జాహ్నవి , పాపారావు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# తనిఖీల్లో పట్టుబడిన రూ.లక్షన్నర నగదు సీజ్



**మధిర, అక్టోబర్ 14(మనం న్యూస్ )**: మధిర ఆత్కూరు చెక్ పోస్ట్ వద్ద రూరల్ ఎస్ఐ ఎండి ఉఫాతుల్ రఫీ తన సిబ్బందితో కలసి తనిఖీల శనివారం చేస్తుండగా కారులో తరలిస్తున్న లక్షన్నర రూపాయల నగదు పట్టుబడ్డాయి. ఈ నగదుకు సంబంధించిన ఎటువంటి ఆధారాలు లేనందున నగదును సీజ్ చేసినట్లు ఎస్ఐ ఎండి ఉఫాతుల్ రఫీ తెలిపారు.

# రాష్ట్రస్థాయి అథ్లెటిక్స్ పోటీలకు ఎంజెపిఎఫ్ గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపిక



**మధిర, అక్టోబర్ 14(మనం న్యూస్)**: జిల్లాస్థాయి అథ్లెటిక్స్ పోటీలలో రాష్ట్రస్థాయి పోటీలకు ఖమ్మం జిల్లా వనమా (కృష్ణాపురం) మహాత్మా గాంధీ జ్యోతి పూలే గురుకుల పాఠశాల విద్యార్థులు ఎంపికయ్యారు. శుక్రవారం నిర్వహించిన ఎస్‌జిఎఫ్ జిల్లా స్థాయి వాలీబాల్ , అథ్లెటిక్స్ పోటీల్లో మహాత్మా గాంధీ జ్యోతి పూలే బాలురు పాఠశాల నుండి పదో తరగతి చదువుతున్న విద్యార్థులు ఎంపికయ్యారు. వాలీబాల్ విభాగంలో వంశీ , హై జంప్ జి. ప్రవీణ్ , డిస్కస్ త్రో రాష్ట్ర స్థాయికి ఎంపిక స్కూల్ విద్యార్థులను ప్రిన్సిపాల్ ఎస్ కే యాకోబు, పిటి వెంకటేశ్వరరావు అభినందనలు తెలిపారు.

# అఖిలపక్షం ఆధ్వర్యంలో జాతీయ రహదారిపై రాస్తారోకో



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14(మనం న్యూస్)**: టీఎస్పీఎస్ ప్రభుత్వ వైఫల్యాలను నిరసిస్తూ అఖిలపక్ష ఆధ్వర్యంలో తిరుమలాయపాలెం మండల కేంద్రంలో సడక్ బంద్ నిర్వహిచారు. సిపిఎం కాంగ్రెస్ సిపిఐ ప్రజాపంద పార్టీలు కలిసి తిరుమలాయపాలెం మండల కేంద్రంలో పెద్ద ఎత్తున రాష్ట్ర బందు నిర్వహించారు. ప్రధానంగా ప్రస్తుత టీఎస్పీఎస్ బోర్డు చైర్మన్ సభ్యులను తొలగించాలని బోర్డులు రద్దు చేయాలని పబ్లిక్ సర్వీస్ కమిషన్ను సంపూర్ణంగా ప్రక్షాళన చేయాలని డీఎస్సీ పోస్టుల సంఖ్యను 13500 కు పెంచాలని పరీక్షలు రద్దుకు కమిషన్ బాధ్యత వహిస్తూ పరీక్ష రాసిన విద్యార్థులకు మూడు లక్షల నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ డిమాండ్ చేశారు. ఈ రాస్తరోకో ఉద్దేశించి కాంగ్రెస్ జిల్లా నాయకులు రాయల నాగేశ్వరరావు, చావా శివ రామకృష్ణ , మందడి ఇజ్రాయిల్, కాంగ్రెస్ మండల అధ్యక్షులు, జడ్పిటిసి బెల్లం శ్రీను, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, ప్రజాపంథా జిల్లా నాయకులు కమ్మ కోమటి నాగేశ్వరావు, సిపిఐ నాయకులు చీమ రామకృష్ణ ,పాల్గొని ప్రసంగించారు. నిరుద్యోగులకు నిరుద్యోగ భృతి కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకు ఎన్ ఎస్ యు ఐ జిల్లా నాయకులు జి మోహన్, పోట్ల కిరణ్ సిపిఎం నాయకులు వశపోంగు వీరన్న తుళ్లూరు నాగేశ్వరరావు దాసరి మహేందర్ నెర్సుల వెంకటేష్ దొండేటి నిర్మల్ రావు పప్పుల ఉపేందర్ నాగటి. సురేష్ పప్పుల ఉపేందర్ పప్పుల ప్రసాద్ కొమ్ము నాగేశ్వరరావు బి రాములు పాపిట్ల సత్యనారాయణ మట్టి దుర్గాప్రసాద్ పిట్టల పాపారావు ఎంపీటీసీ గుగులోత్ పాపా నాయక్ సత్యనారాయణ జూలకంటి సాగర్ రెడ్డి ఎస్ రాము తదితరులులు పాల్గొన్నారు.

# తెలంగాణ ఉద్యమకారులకు గుర్తింపునివ్వాలి



**ఏన్కూరు, అక్టోబర్ 14(మనం న్యూస్)**: తెలంగాణ స్వరాష్ట్ర ఉద్యమంలో పాల్గొని జైళ్లకు వెళ్ళి, కేసుల పాలై, ఆర్థికంగా నష్టపోయిన ఉద్యమకారుల కుటుంబాలను గుర్తించి తగిన గుర్తింపునివ్వాలని ఏన్కూరు మండల ఉద్యమకారులు కోరారు. శనివారం మండల కేంద్రంలో వారు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో జీవితాలను పణంగా పెట్టి పోరాడిన ఉద్యమకారులకు నామినేటెడ్ పదవులు ఇవ్వాలని, బిఆర్ఎస్ పార్టీలో సముచిత స్థానం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. కేసులు అనుభవించి జైలు జీవితం గడిపిన ప్రతి ఉద్యమకారుడికి పెన్షన్ ఇవ్వాలని, 500గజాల ఇంటి స్థలం, ఇంటి నిర్మాణానికి రూ.10 లక్షల రూపాయలు ఇవ్వాలని, ఉద్యమంలో పాల్గొన్న విద్యార్థి నాయకులకు ప్రభుత్వ ఉద్యోగాల్లో 10 శాతం వాటా కల్పించాలని డిమాండ్ చేశారు. తమ డిమాండ్లను ఎన్నికల మేనిఫెస్టోలో చేర్చాలని ఉద్యమకారులు కోరారు. ఈ కార్యక్రమంలో ఉద్యమకారులు గిద్దగిరి సత్యనారాయణ, ఇంజం దేవదాసు, కొంటు సాంబయ్య, రాజు, గణేష్, భాస్కరాచారి తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ మొదటి జాబితా ఫైనల్

(మొదటి పేజీ తరువాయి)

నిన్నటి వరకు క్లారిటీ లేదు. ఇటీవల కాలంలో పాలేరు నియోజకవర్గంలో పొంగులేటి సోదరుడు ప్రసాద్‌రెడ్డి విస్తృతంగా తిరుగుతున్నారు. దీంతో ఖమ్మంలో తుమ్మల పోటీ చేస్తారని ప్రచారం జరిగింది. నిన్న ఢిల్లీలో రాహుల్‌గాంధీతో భేటి అనంతరం తుమ్మల మీడియాతో మాట్లాడుతూ అధిష్టానం ఎక్కడ నుండి పోటీ చేయమన్నా అక్కడ నుండే బరిలో ఉంటానని పేర్కొనడంతో ఖమ్మం నియోజకవర్గం ఆయనకు ఫైనల్ అయినట్లుగా తెలుస్తోంది. అశ్వారావుపేటలో మాజీ ఎంఎల్‌ఏ తాటి వెంకటేశ్వర్లుకు టికెట్ వస్తుందనే ప్రచారం జరిగినా సర్వేలో సున్నం నాగమణికి అనుకూలంగా వచ్చిందని, అందుకే ఆమె పేరును ఎంపికచేసినట్లు సమాచారం. వైరాలో కూడా బాణోత్ విజయబాయికి టికెట్ ఇప్పించుకోవాలని పొంగులేటి ప్రయత్నించినా సర్వేలో రాందాస్ నాయక్ పేరు వచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. మొత్తంగా అధికారికంగా ప్రకటిస్తేనే తప్ప క్లారిటీ రాదనేది అర్థమవుతోంది.

# బీజేపి, బీఆర్ఎస్ పార్టీలను సాగనంపుదాం

(మొదటి పేజీ తరువాయి)

స్థానాలు ఈ కూటమి కైవసం చేసుకొని తీరుతుందని స్పష్టం చేశారు. ఉద్యమాల పురిటిగడ్డ అయిన భద్రాది జిల్లాకు అనేక మంది వచ్చిపోతుంటారని, కానీ నిరంతరం ప్రజలతో ఉండేది కమ్యూనిస్టులు మాత్రమే అన్నారు. అనంతరం సీపీఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాష, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బీ అయోధ్య, రావులపల్లి రాంప్రసాద్ లు జిల్లా రాష్ట్ర రాజకీయ పరిస్థితులు వివరించారు. కల్లూరి వెంకటేశ్వర్లు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో జిల్లా కార్యవర్గ సభ్యులు బందెల నరసయ్య గుత్తులు సత్యనారాయణ, ముత్యాల విశ్వనాథం, కే సారయ్య,ఎస్ డి సలీం, రావులపల్లి రవి కుమార్, మున్నా లక్ష్మి కుమారి, కమటం వెంకటేశ్వరరావు, నారాటి ప్రసాద్, వై శ్రీనివాస్ రెడ్డి, రేసు ఎల్లయ్య, చంద్రగిరి శ్రీనివాస్ రావు, సలిగంటి శ్రీనివాస్ రావు, చంద్ర నరేంద్ర, దేవరకొండ శంకర్, అకోజు సునీల్ కుమార్, ఏర్లగడ్డ భాస్కరరావు, మరియు వివిధ మండల, పట్టణ కార్యదర్శిలు, జిల్లా సమితి సభ్యులు, ప్రజాసంఘాలు జిల్లా బాధ్యులు తదితరులు హాజరయ్యారు.

# ఎంతో అభివృద్ధి చేశా...

(మొదటి పేజీ తరువాయి)

వెళ్ళు.. నిధుల సంగతి నేను చూసుకుంటా అని హామీ ఇవ్వడం పట్ల వారికి ధన్యవాదాలు. బస్టాండ్ నిర్మాణ కేవలం 9 నెలల్లో పూర్తి చేసి ప్రారంభోత్సవం చేసినం.. అభివృద్ధి పట్ల నాకు అంతటి చిత్తశుద్ధి ఉంది. ఒకప్పుడు గోళ్ళపాడు ఖమ్మం త్రీ టౌన్ కు శాపంగా ఉండేది.. ఇన్ని ప్రభుత్వాలు వచ్చాయి. ఎవరైనా దాని అభివృద్ధికి కనీసం ఆలోచన చేశారా..? ఎమ్మెల్యేగా గెలిచిన తొలి సంవత్సరమే నా పుట్టినరోజు సందర్భంగా గోళ్ళపాడు ఛానల్ ను స్వయంగా అభివృద్ధి పనులు ప్రారంభించా.. నాడు నేను కేవలం ఎమ్మెల్యే ను. అయినా మంత్రి కేటిఆర్‌పై భారం వేసి ముందుకు సాగాను. ఆనాటి కాలంలోనే దాన్ని అత్యంత అద్భుతంగా అభివృద్ధి చేసి ప్రజలకు కావాల్సిన అన్ని సదుపాయాలతో తీర్చిదిద్దానని అన్నారు. ఒకప్పుడు చీ అని చిదరించుకున్న గోళ్లపాడు నేడు డు ఖమ్మం త్రీ టౌన్ కు ఆహ్లాదానికి, క్రీడలకు, చిన్న పిల్లలకు ఆటలకు, పెద్దల ఆరోగ్యానికి నిలయంగా మారిందన్నారు. ఒకప్పుడు ఇక్కడ నివాసం ఉండటానికి ఇబ్బంది పడ్డ ప్రజలు నేడు ఇక్కడ స్థలం కొనుక్కుని నివాసం ఉండటానికి ఆసక్తి చూపుతున్నారని, అపార్ట్మెంట్ లు కట్టి అమ్ముతున్నారని అన్నారు. నగరంలో రోడ్ల విస్తరణ అంత సులువైన పనా..? ఎప్పుడైనా ఎవరైనా రోడ్డు విస్తరణ చేస్తాం అంటే అక్కడ ప్రజలు ఆక్షేపించే వారు. ప్రజల ఆమోదంతో.. ఎవరికి ఇబ్బంది కలుగకుండా.. నగరంలోని ప్రతి ప్రధాన రోడ్డు విస్తరించి సెంట్రల్ లైటింగ్, సెంట్రల్ డివైడర్ ఏర్పాటు చేశాం.. ఒకప్పుడు ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి ఎలా ఉండేది.. అదొక ఆసుపత్రి ఉంది అని కూడా ప్రజలు గుర్తించలేదు.. కనీసం ఆ వైపు కూడా చూడలేదు. నేడు సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రి స్థాయికి తీసుకొచ్చినం. కరోనా సమయంలో మమత ఆసుపత్రి, ప్రభుత్వ ఆసుపత్రి కొన్ని వేల మందికి వైద్య చికిత్సలు అందించి ప్రాణాలు కాపాడింది.ఆ రోజు మీరు ఎక్కడికి పోయారు.. విజ్ఞులైన ప్రజలు ఆలోచన చేయాలి. ప్రజల కోసం పని చేసిన వారు ఎవరు.. చేసే వారు ఎవరో ఆలోచన చేయాలి. వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో విత్తనాభి వృద్ధి సంస్థ చైర్మన్ కొండబాల కోటేశ్వరరావు, మేయర్ పునుకొల్లు నీరజ, డిప్యూటీ మేయర్ ఫాతిమా జోహార, డీసీసీబీ చైర్మన్ కూరాకుల నాగభూషణం, భద్రాద్రి బ్యాంక్ చైర్మన్ చెరుకూరి కృష్ణమూర్తి, పాల్గొన్నారు.

# ప్రచారం ప్రారంభించిన సండ్ర

### ... పలు గ్రామాల్లో విస్తృత పర్యటన

**కల్లూరు, అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఎన్నికల ప్రచారంలో భాగంగా సత్తుపల్లిలో పర్యటించనున్న బిఆర్ఎస్ మాజీ ముఖ్యమంత్రి కేసిఆర్ పర్యటన విజయవంతం చేయాలని, రాబోయే ఎన్నికల్లో కేసీఆర్ ను గెలిపించాలని, నవంబర్ 1న కల్లూరులో జరిగే బహిరంగ సభను విజయవంతం చేయాలని సత్తుపల్లి బిఆర్ఎస్ అభ్యర్థి సండ్ర వెంకటవీరయ్య నియోజకవర్గ ప్రజలను కోరారు. ప్రచారంలో భాగంగా మండలంలోని ఎర్రబంజర, బత్తులపల్లి , కప్పలబంధం, లక్ష్మీపురం (రాళ్ళబంజర),అడవి బొడిమల్లే గ్రామాలలో శనివారం ఆయన పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి అర్ ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి మీ గ్రామాల్లో కళ్ళ ముందే కనబడుతుందని, కేసీఅర్ సంక్షేమ పథకం అందని కుటుంబం లేదంటే ఆశ్చర్యపడే పని లేదని, మాటలతో కాకుండా చేతల్లో అభివృద్ధి చేసి చూపించిన తెలంగాణ ప్రభుత్వాన్ని మళ్ళీ ఆదరించాలని అన్నారు. ఎన్నికల సీజన్ లో వచ్చిన నాయకులు, ఎన్నికల తరువాత కనబడరని అన్నారు. వారంటీ లేని 6 గ్యారంటీల పత్రాలతో వచ్చే వారిని నమ్మి మోసపోవద్దని హితవు పలికారు. కులమతాలకు అతీతంగా అన్ని వర్గాలను కలుపుకుని అభివృద్ధి పథంలో నడిపించే మహా నాయకుడు సీఎం కేసీఅర్ అని మళ్ళీ ఆయనే గెలిపించి హ్యాట్రిక్ సీఎం ని చేయడమే మనందరి కర్తవ్యమని అన్నారు. ప్రచార కార్యక్రమంలో ప్రతి గ్రామంలో సండ్రకు బ్రహ్మరథం పడుతూ కోలాటం,నృత్యాలతో, బతుకమ్మ పాటలు ఘన స్వాగతం పలికారు.సండ్రన్న మేమంతా నీ వెంటే అంటూ నినాదాలతో ప్రచారం జోరుగా కొనసాగింది.ఈ కార్యక్రమంలో ఎంపీపీ బీరవల్లి రఘు, జడ్పిటిసి కట్టా అజయ్ కుమార్ , బి అర్ ఎస్ మండల అధ్యక్షులు పాలెపు రామారావు, రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ డాక్టర్ లక్కినేని రఘు, జెడ్పీ, మండల కో.ఆప్షన్ సభ్యులు ఇస్మాయిల్ , కమ్లి, మండల యూత్ అధ్యక్షుడు పెడకంటి రామకృష్ణ, సీనియర్ నాయకులు అత్తునూరి సత్యనారాయణరెడ్డి, బి అర్ ఎస్ మండల సెక్రెటరీ కొరకొప్పు ప్రసాద్, సర్పంచ్ లు శీలం సత్యనారాయణ రెడ్డి, నందిగాం ప్రసాద్, గంగవరపు శ్రీనివాసరావు, కల్యాణపు వెంకటేశ్వరావు, సింగిశాల ప్రసాద్, నాయకులు



కర్నాటి సాంబ శివారెడ్డి, మందపాటి మాధవరెడ్డి కర్నాటి జయ బాబు రెడ్డి, పలగాని శ్రీరంగం, బిక్యా, కేబుల్ ప్రసాద్, నాయకులు మేకల కృష్ణ, చారుగుండ్ల కిరణ్ , సందీప్ , కొత్తపల్లి వెంకటేశ్వర్లు, బైర్ల కాంతారావు ఖమ్మంపాటి పుల్లారావు,ఏ యం సి డైరెక్టర్లు కట్టా అర్లప్ప, నల్లగట్ల లేహాం, కోటి, వార్డు సభ్యులు దార్ల నరసింహారావు, ఖమ్మంపాటి రమేష్ , ఎనుమల రాంబాబు, మోర్తాల పిచ్చిరెడ్డి , బోల్లం వెంకటేశ్వర్లు, బొగ్గుల రామిరెడ్డి, ఐలూరి నాగిరెడ్డి, షేక్ జానీ, తాళ్లూరి సురేష్, జొన్నలగడ్డ రవి, సింగిసాల కోటిరత్నం ,జొన్నలగడ్డ లక్ష్మణ్ , నవీన్, వేల్పుల శ్రీను, షేక్ సలీం, వెంకటేశ్వర్లు, బసవయ్య, మంచాల వెంకట్ , కృష్ణ బోల్లేపోగు రామకృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## చందనాలో మొదటి బహుమతి గెలుపొందిన హోమ శ్రీ



**కూసుమంచి, అక్టోబర్ 14(మనం న్యూస్):** మండల పరిధిలోని నాయకునిగూడెం చందన పాఠశాలలో, శనివారం నాడు జరిగినటువంటి బతుకమ్మ పోటీలలో పూలను అందంగా పేర్చి , పాఠశాల మొత్తంలో ఎల్కేజీ చదువుతున్న హోమ శ్రీ మొదటి బహుమతి గెలుపొందటం పట్ల పాఠశాల యాజమాన్యంతో పాటుగా తల్లిదండ్రులు కూడా సంతోషం వ్యక్తం చేశారు. భవిష్యత్తులో పాఠశాల తరపు నిర్వహించే మరిన్ని పోటీల్లో, హోమ శ్రీ తన ప్రతిభను చాటాలని పాఠశాల ప్రిన్సిపాల్ అండ్ కరస్పాండెంట్ నాగార్జునసాగర్ కొనియాడారు. ఈ కార్యక్రమంలో శ్రీనివాస్ సార్, కృష్ణ తో పాటుగా ,హోమ శ్రీ తల్లిదండ్రులు రవీంద్ర నాయక్, ప్రియాంక , తదితరులు పాల్గొన్నారు.

## తనిఖీలకు సహకరించిన ఎంఎల్ఏ కందాళ



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 14(మనం న్యూస్):** ఖమ్మం రూరల్ మండలం కోదాడ క్రాస్ రోడ్డు వద్ద పోలీసులు చేస్తున్న తనిఖీలకు పాలేరు ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి సహకరించారు. ఆయన వా హనాన్ని అడిషనల్ డీసీపీ ప్రసాదరావు, ఏసీపీ బస్వారెడ్డి, సీఐ రాజిరెడ్డి తదితరులు తనిఖీ చేశారు. సాధారణ తనిఖీల్లో భాగంగా ఎంఎల్ఏ వాహనాన్ని త నిఖీ చేసినట్లు పోలీసులు తెలిపారు.

# సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు

**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 14 (మనం న్యూస్) :** స్థానిక సాయిస్ఫూర్తి ఇంజనీరింగ్ కళాశాలలో ఫ్రెషర్స్ డే వేడుకలు శనివారం ఘనంగా నిర్వహించారు. మొదటి సంవత్సరం విద్యార్థులకు రెండవ సంవత్సరం విద్యార్థులు స్వాగతం పలుకుతూ శనివారం కళాశాల ప్రాంగణంలో వేడుకలు జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డి .ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథిగా హాజరు అయ్యారు. కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వూటుకూరి శేషారత్నకుమారి మాట్లాడుతూ కొత్తగా ఇంజనీరింగ్ లో జాయిన్ అయిన విద్యార్థులను ఓరియంట్ చేయడానికి, స్వాగతించడానికి అనేక రకాల కార్యక్రమాలు జరుగుతాయని, కొత్తగా వచ్చినవారికి ఆత్మీయ స్వాగతం పలకడం, ఇటువంటి పార్టీలు తమ విశ్వాసాన్ని పెంపొందించుకోవడమే కాకుండా సృజనాత్మకతను వారి న్ా ధ ం య క ి పెంచ ు తాయ ు న్నార ు. ఒకరికొకరు స్నేహ భావం కలిగి వుండాలని, ఈ స్నేహంతో చదువులో ఒ క ్ రి కొ ్ క ్ ర ్ ు సహ క రించ ు కు ంటూ నాలుగు సంవత్సరాలు ఈ కోర్సును కష్టపడి ఇష్టంగా చదివితే ఉన్నతమైన విలువలతో కూడిన భవిష్యత్తు మీ సొంతం అవుతుందని అన్నారు. ఇంజనీరింగ్ విద్యార్థులు అన్ని రంగాలల్లో అనేక అవకాశాలు తమ సొంతం అవుతున్నాయని అన్నారు. ఫ్రెషర్స్ డే వేడుకలు విద్యార్థులకు, కళాశాలకు ఒక మంచి సంప్రదాయంగా వుంటుందని చెప్పారు. ఈ వేడుకలో కళాశాల ఇంజనీరింగ్ విభాగం అన్ని బ్రాంచీల విభాగాధిపతులు, విద్యార్థులు, అధ్యాపకులు కళాశాల సిబ్బంది పాల్గొన్నారు.




## వి వి విద్యాలయం లో బతుకమ్మ వేడుకలు



**సత్తుపల్లి టౌన్, అక్టోబర్ 14( మనం న్యూస్ ):** తెలంగాణ సంస్క ృతి, సాంప్రదాయాలను, ఆచార వ్యవహారాలను తెలియజేసే పువ్వుల పండుగ బతుకమ్మ విద్యార్థులు వివిధ రకాల పువ్వులను సేకరించి వాటిని బతుకమ్మలుగా తీర్చిదిద్దారు. సాంప్రదాయ దుస్తులతో రంగురంగుల బతుకమ్మలను చేసారు మన సంస్క ృతి సాంప్రదాయాలు ఉట్టిపడేలా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# నిరుద్యోగులు ఆత్మహత్యల అన్ని ముమ్మాటికీ ప్రభుత్వ హత్యలే

### ...ప్రవళిక మృతి కీ మాధవి రెడ్డి ఆధ్వర్యంలో నివాళి

**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14 (మనం న్యూస్):** నిరుద్యోగిని ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు రామసహాయం మాధవి రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు గ్రామంలో కొవ్వొత్తులతో నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టి.ఎస్.పి.ఎస్.సి లో జరుగుతున్న అవకతవకల మూలన, పరీక్షలు రద్దు చేయడం పోటీపడి రాసిన పరీక్షలు గ్రూప్ 1 పరీక్షలు 2సార్లు రద్దు చేయడం, గ్రూప్ 4 లాంటి రిజల్ట్ రాకపోవడం, గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన దొడ్డి దారిన ఉద్యోగాలు చేతులు మారుతున్నాయనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికకు తగిన న్యాయం చేసే వరకు పోరాటం కొనసాగుతుందని అన్నారు. చనిపోయిన ప్రవళిక కు 50 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కెసిఆర్ నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం అడదని, అక్టోబర్, నవంబర్, డిసెంబర్ లో ఎన్నికల కోడ్ ఉంటుందని తెలిసిన కెసిఆర్ ప్రభుత్వం ఉద్యోగ నియామకాల పరీక్షల నిర్వహణలో నిర్లక్ష్యం వ్యవహరించడం వల్లే పరీక్షల్లో తప్పులు, లీకేజీ లు జరిగాయనీ, గ్రూప్ 1 రద్దు, గ్రూప్ 2, డీఎస్సీ పరీక్షలు ఇప్పుడు వాయిదాకు కెసిఆర్ నే కారణమని, ఆనాడు పరీక్షలు సక్రమంగా నిర్వహిస్తే నేడు వాయిదా పడేవి కావని అలాగే గత 9 ఏళ్లుగా మెగా డీఎస్సీ నిర్వహించాలని కోరిన పట్టించుకోకుండా ఎన్నికల ముందు నోటిఫికేషన్లు వేసినట్లు వేసి తప్పులు చేస్తు పరీక్షల రద్దులు ,మళ్ళీ నిర్వహణ తేదీల ప్రకటన, ఎన్నికల కోడ్ రావడం పరీక్షలు వాయిదా అంటే నిరుద్యోగుల పట్ల కెసిఆర్ వ్యవహరించిన తీరు ఇప్పటికైనా నిరుద్యోగులు గుర్తించాలని, ఎన్నికల కోసం సంవత్సరం ముందు నుంచి సన్నద్ధమయే ముఖ్యమంత్రి కెసిఆర్ ఎన్నికల కోడ్ రాకముందు



ఉద్యోగ నియామకా పరీక్షలు నిర్వహించాలన్న శ్రద్ధ లేదంటే నిరుద్యోగ యువత అంటే కెసిఆర్ కి ఎంత వివక్షతో అర్థమవుతుందని, రానున్న ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీని బొంద పెట్టడానికి నిరుద్యోగులు సిద్ధం కావాలనీ పిలుపునిచ్చారు కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు చామకూరి శ్రీనివాస్ దొడ్డ గురవయ్య రావూరి యాకోబ్ రావు షేక్ అబ్దుల్ కలాం భాజ సత్యనారాయణ షేక్ నిజాం పట్ల ప్రభాకర్ నీరు లాజర్ గుగులోతు వీరన్న సయ్యద్ మదర్ చంద్రారెడ్డి చామకూరి నరసయ్య టెంకటి నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు

## వేదకుమార్‌కు బండి రమేష్ నివాళి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14 (మనం న్యూస్):** తిరుమలాయపాలెం మండలం బచ్చోడు గ్రామానికి చెందిన సిపిఎం సీనియర్ శాఖ సభ్యుడు ఎన్నబోయిన వెంకన్న కుమారుడు ఎన్నబోయిన వేద కుమార్ ఆకస్మికంగా మృతి చెందాడు. విషయం తెలుసుకున్న సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు బండి రమేష్, సిపిఎం మండల కార్యదర్శి కొమ్ము శ్రీను, సిపిఎం జిల్లా నాయకులు ఎస్డిబసీరుద్దీన్ , అంగిరేకుల నరసయ్య, పుష్పంగు వీరన్న బింగి రమేష్ గుండుమల్ల ఉపేందర్ తుళ్లూరు నాగేశ్వరరావు మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. వేదకుమారు మృతి వెంకన్న కుటుంబానికి తీరనిలోటని వారు పేర్కొన్నారు.

# నిరుద్యోగులను మోసం చేసిన కేసిఆర్ కు గుణపాఠం చెప్పాలి

### జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ



**నేలకొండపల్లి, అక్టోబర్ 14(మనం న్యూస్):** నిరుద్యోగులను మోసం చేసిన కేసీఆర్‌కు తగిన గుణపాఠం చెప్పాలని, అసమర్థ ప్రభుత్వం నిర్లక్ష్యంతో మరో నిరుద్యోగ సోదరి ప్రవళిక ఆత్మహత్య చేసుకుందని ఖమ్మం జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ పేర్కొన్నారు. నేలకొండపల్లి మండల కేంద్రంలో నిరసన కొవ్వొత్తుల ర్యాలీ నిర్వహించి, మౌనం పాటించారు.. అనంతరం మాట్లాడుతూ ప్రవళిక కుటుంబానికి 50,00,000 లక్షలు ఎక్స్‌గ్రేషియా ప్రకటించాలని, నిరుద్యోగులను మోసం చేసిన కేసిఆర్ కు రాబోయే ఎన్నికల్లో బుద్ధి చెప్పాలని, రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో నిరుద్యోగులకు లబ్ధి చేకూరుతుంది అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు నెల్లూరి భద్రయ్య, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ అధ్యక్షుడు జెర్రిపోతుల సత్యనారా యణ,పోనగంటి నాగిరెడ్డి, చెన్నారం సొసైటీ చైర్మన్ చింత నిప్పు సైదులు, అనంత సత్యనారాయణ, భూక్య రవి, కాశబోయిన మల్లయ్య చెరుకు రంగయ్య,కొండ బాల రాంబాబు, రాయపూడి శీను,ఉన్నం వెంకటేశ్వర్లు,షేక్ యాకుబ్, కడియాల నరేష్,లింగం శీను, నేలకొండపల్లి మండల యువజన కాంగ్రెస్ నాయకులు యడవల్లి నాగరాజు,నేలకొండపల్లి మండల సోషల్ మీడియా కోఆర్డినేటర్ ధనావత సంతోష్,కుమ్మరి వీరబాబు,కుమ్మరి ఉపేందర్, ధనావత్ హరి,జానీ,భూక్య బాలాజీ,యడవల్లి హుస్సేన్ , ప్రజాపతి దిలీపు,తోట ధనుష్, పందు ,సోమనబోయిన సాయి నవీన్,అనంత మనోజ్,తాత అఖిల్,ఖమ్మం భరత్,సాయి చారి పాల్గొన్నారు..

# పాదయాత్రకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు

### ...కాంగ్రెస్ నాయకులు కొండూరు సుధాకర్ .... 100. కోట్ల నిధులతో సింగరేణి బాధితులకు న్యాయం
### ....తుమ్మల, పొంగులేటి, మువ్వా, సంభానిల సహకారం తోనే పాదయాత్ర విజయవంతం

**సత్తుపల్లి, అక్టోబర్ 14(మనం న్యూస్):** సత్తుపల్లి నియోజకవర్గ వ్యాప్తంగా తాను చేపట్టిన కాంగ్రెస్ పార్టీ విజయ సంకల్ప మహా పాదయాత్ర ఎనిమిది రోజులుగా సుమారు 140 కిలోమీటర్లు కొనసాగిందని, పొంగులేటి ,తుమ్మల, మువ్వా ,సంబాని వర్గానికి చెందిన అనుచరులు సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తల సంపూర్ణ సహాయ సహకారంతోనే విజయవంతం అయిందని సత్తుపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండూరు సుధాకర్ అన్నారు. శనివారం తన క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, పాదయాత్ర సందర్భంగా నియోజకవర్గంలో ప్రజలు పడుతున్న కష్టాలను కళ్ళార చూశానని, ప్రజలు ఈ ప్రభుత్వంలో ఎటువంటి సంక్షేమ ,అభివృద్ధికి నోచుకోక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. గడిచిన తొమ్మిదిన్నర ఏళ్లుగా నియోజకవర్గంలో పేదవాడికి డబల్ బెడ్ రూమ్, కనీసం రేషన్ కార్డులు, ఇళ్ల నిర్మాణం చేపట్టలేదు అసమర్థ పాలన బీ ఆర్ ఎస్ ది పార్టీ అని అన్నారు. నియోజకవర్గ వ్యాప్తంగా 24 గంటల ఉచిత కరెంటు అనే మాట పచ్చి అబద్ధమని ,సకాలంలో కరెంటు లేక చేతికొచ్చిన పంటలు ఎండిపోతున్నాయి. పాదయాత్రలో ఈ ప్రభుత్వాన్ని హెచ్చరించడంతోనే నేడు నాగార్జునసాగర్ జలాలు విడుదలైన విషయాన్ని గుర్తు చేశారు. నియోజకవర్గంలో నిరుద్యోగ సమస్య తీవ్రంగా ఉందని ఉపాధి లేక యువత తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. సింగరేణి బ్లాస్టింగ్ వల్ల సత్తుపల్లి పట్టణంలోని జలగం నగర్, వెంగళరావు నగర్, వింరాట్ నగర్, ప్రాంతాల్లో ఇళ్ళు పూర్తిగా ధ్వంసం



అయ్యాయని, కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన వంద రోజుల్లోనే సింగరేణి సంబంధించిన 100 కోట్ల నిధులతో బ్రహ్మాండమైన ఇళ్ళు నిర్మించి ఇస్తామని హామీ ఇచ్చారు. 2018 ఎన్నికల్లో సత్తుపల్లిని జిల్లా చేయాలని ఉరుకులు పెట్టిన స్థానిక ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య అధికార పార్టీలో చేరిన తర్వాత సత్తుపల్లి జిల్లా విషయాన్ని ఎందుకు విస్మరించారో నియోజకవర్గ ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.. నియోజకవర్గంలో ప్రతి దళిత కుటుంబానికి దళిత బంధు కావాలని డిమాండ్తో గత నెల 29వ తారీఖు నాడు కల్లూరు ఆర్డీవో కార్యాలయాన్ని వందలాది మంది దళిత మహిళలతో ముట్టడిస్తే మా ఉద్యమాన్ని చూసి కేటీఆర్ తో దళిత బంధు ప్రకటించారన్నారు. 3 నెలల క్రితం నియోజకవర్గానికి మంజూరైన 1100 దళిత బంధు యూనిట్లను పంపిణీ చేయలేదన్నారు. మరో 50 రోజుల్లో జరగబోయే ఎన్నికల్లో ఈ నియోజకవర్గ ప్రజల సంపూర్ణ మద్దతుతో పొంగులేటి, తుమ్మల, మువ్వా, సంభాని చంద్రశేఖర్ల ఆశీర్వాదంతో సత్తుపల్లి గడ్డపై కాంగ్రెస్ గెలుస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు, ఈ సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తోట సుజలరాణి , మందపాటి ముత్తారెడ్డి, ఉడతనేని అప్పారావు, కొత్తూరు కోటేశ్వరరావు, మందపాటి రవీంద్రారెడ్డి, మలిరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, మాజీ జెడ్పిటిసి భాషా నాయక్ , గాదిరెడ్డి సుబ్బారెడ్డి , గంగిశెట్టి ప్రసాద్ , దొడ్డ కిషోర్ , వెంకటనారాయణ రెడ్డి , దొడ్డ అమ్ములు, వీరస్వామి , నాగళ్ళ ప్రసాద్ , ధరావత్ నాగరాజు, ఖమ్మంపాటి కాంతారావు , యంగల సురేష్ , బానోతు నరసింహారావు , గుజ్జర్లపూడి చింటు, కిరణ్, ఉదయ్ కుమార్, మల్లెల్లి అనిల్ , మోరుబోయిన ప్రసాద్ పాల్గొన్నారు....

# బతుకమ్మను ఎత్తిన ఆడపడుచులు

### ....ఘనంగా ప్రారంభమైన బతుకమ్మ పండుగ

**ఆళ్లపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా బతుకమ్మ పండుగ సంబరాలు బంగారం వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీక ప్రతి ఒక్క మహిళ అత్యంత భక్తిశ్రద్ధలతో ఉపవాసం దీక్షలతో ఉండి పూలను తీసుకువచ్చి రంగులు అద్ది తిరొక్క పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మలో గౌరమ్మని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం డప్పు చప్పులతో వాడ వాడలు నుండి మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మని ఎత్తుకొని సందడి చేస్తూ బతుకమ్మ గద్దెల వద్దకు చేరి పాటలు పాడుతూ బతుకమ్మ ఆటలు ఆడుతూ సందడి వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పిల్లలు పాల్గొన్నారు.



## రెచ్చగొట్టే వ్యాఖ్యలకు అడ్మిన్లదే బాధ్యత

### కూసుమంచి ఎస్ఐ రమేష్ హెచ్చరిక



**కూసుమంచి, అక్టోబర్ 14(మనం న్యూస్) :** రాష్ట్రంలో ఎన్నికల నగారా మోగడంతో సోషల్ మీడియాపై రాష్ట్ర పోలీసుల తో పాటుగా కూసుమంచి పోలీసులు, ఎన్నికల అధికారులు, ప్రత్యేక దృష్టి సారించారు. శనివారం నాడు మీడియాతో కూసుమంచి ఎస్ఐ రమేష్ మాట్లాడుతూ సోషల్ మీడియా ఖాతాలైన వాట్సాప్, ఫేస్బుక్, ట్విట్టర్, ఇన్స్టాగ్రామ్ వంటి మాధ్యమాల్లో పెట్టే పోస్టులు, చేసే కామెంట్లపై నెటిజన్లు, ఆయా గ్రూపుల సభ్యులు జాగ్రత్తలు వహించాలి అని సూచించారు. ఆయా గ్రూపుల్లో పార్టీలను, అభ్యర్థులను రెచ్చగొట్టేలా వ్యాఖ్యలు చేయడం, పోస్టు పెట్టడం, ఫొటో ఎడిట్ చేయడం, వాయిస్ మెసేజ్లు పెట్టడం తక్షణమే మానుకోవాలని సూచించారు. ఆయా గ్రూపుల్లో తమకు వ్యతిరేకంగా వచ్చిన పోస్టుల ఆధారంగా ఎవరైనా ఫిర్యాదు చేస్తే.. తప్పనిసరిగా అడ్మిన్, ఆ పోస్టు చేసిన వ్యక్తిని విచారించి, తగిన చర్యలు తీసుకుంటామని పోలీసు ఉన్నతాధికారులు తెలిపారనీ , కనుక పై అధికారుల నిర్ణయం మేరకు ,ఆదేశాల మేరకు ,పాలేరు నియోజకవర్గంలో కూసుమంచి మండలంలో కూడా ఈ చర్యలు వర్తిస్తాయని, ఈ సూచనలు సలహాలు వర్తిస్తాయని ,కనుక అందరూ జాగ్రత్తలు పాటించాలని పోలీసు వారికి సహకరించాలని కూసుమంచి ఎస్ఐ రమేష్ విజ్ఞప్తి చేశారు.

## రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమే

### గడపగడప కాంగ్రెస్ గ్యారంటీ కార్డుల కార్యక్రమంలో
### రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి



**తిరుమలాయపాలెం, అక్టోబర్ 14 (మనం న్యూస్):** రాష్ట్రంలో వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రాష్ట్ర కాంగ్రెస్ నాయకురాలు రామ సహాయం మాధవి రెడ్డి పేర్కొన్నారు. తిరుమలాయపాలెం మండల కేంద్రంలో నిర్వహించిన గడపగడపకు కాంగ్రెస్ గ్యారెంటీ కార్డుల కార్యక్రమంలో భాగంగా ఆమె ఇంటింటికి వెళ్లి ఆరు హామీలను వివరించారు. అనంతరం మాధవి రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక 6 గ్యారెంటీ కార్డులు అమలు చేస్తామన్నారు. ప్రతి మహిళకి 2500 రూపాయలు, 500 కె గ్యాస్, రైతు భరోసా పథకం, ఇందిరమ్మ ఇండ్లు, భూమి ఉంటే ఇల్లు కట్టు కోవడానికి ఐదు లక్షల రూపాయలు ఇస్తామని, అలాగే ప్రతి మహిళకు 50 కిలోమీటర్ల వరకు ఉచితంగా ప్రయాణం చేసే అవకాశం కల్పిస్తున్నామన్నారు. 200 యూనిట్లు కరెంటు ఉచిత మని, ఇవ్వడానికి విద్యార్థులకు యువ వికాసం ఇలాంటివి ప్రజలకు ఉపయోగపడే మరెన్నో పథకాలను ప్రవేశ పెట్టి పేద ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ నిరంతరం పోరాటం చేస్తుందని తెలిపారు. తెలంగాణ విద్యార్థులు ఆత్మ బలిదానాలు చేసుకుంటుంటే అది చూసి చలించిపోయి తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కి కానుకగా రానున్న ఎలక్షన్లలో కాంగ్రెస్ ను అధికారంలోకి తీసుకువచ్చి ఆమెకు కానుక ఇవ్వాలని ఈ సందర్భంగా ప్రజలను కోరారు. ఈ కార్యక్రమంలో చంద్రారెడ్డి చామకూరి శ్రీనివాస్ రావూరి యాకోబు రావు అబ్దుల్ కలాం షేక్ నిజాం గూగుల్ వీరన్న సయ్యద్ మదర్ పట్ల ప్రభాకర్ నీరుడు లాజర్ ఉపేందర్ భాజ సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి మాటున అక్రమ రవాణా

–జోరుగా గ్రావెల్ తోలకాలు
–ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి
–పట్టించుకోని అధికారులు





**చర్ల, అక్టోబర్ 14 (మనం న్యూస్):** చర్ల మండలంలో అక్రమ గ్రావెల్ రవాణా అధికారులు పట్టించుకోకపోవడంతో అక్రమార్కుల ఆగడాలకు అంతే లేకుండా పోయింది. ఎటువంటి అనుమతులు లేకుండానే అక్రమార్కులు దోపిడీకి తెర లేపారు. వారు అనుకున్నదే తడువుగా ప్రభుత్వ భూముల్లో యదేచ్ఛగా గ్రావెల్ తవ్వకాలు చేపడుతున్నారు. ఇసుక సొసైటీల మాటున రహదారి నిర్మాణాల పేరుతో మండల పరిధిలోని దేవానగరం, విజయ్ కాలనీ, లక్ష్మీ కాలనీ లోని ప్రభుత్వ భూముల్లో విచ్చలవిడిగా గ్రావెల్ తవ్వకాలు గత వారం రోజులుగా నిర్విఘ్నంగా కొనసాగుతున్నాయి. దేవా నగరం సమీపంలో ప్రభుత్వ భూమిలోనుండి అడవికి వెళ్లే మార్గంలో భారీ యంత్రాలతో గ్రావెల్ తవ్వకాలు విచ్చలవిడిగా సాగుతున్నాయి. ప్రభుత్వ భూమిలో తవ్వకాలు జరుగుతున్న వ్యవహారంలో ఓ ప్రాంతానికి చెందిన వ్యక్తి అధికారులను మంచిగా చేసుకొని అక్రమ గ్రావెల్ రవాణా జరుపుతున్నట్లు ఆరోపణలు ఉన్నాయి. పంచాయతీ అభివృద్ధి పనుల పేరిట గ్రావెల్ తవ్వి అమ్ముకుంటున్నారని విమర్శలు సర్వత్ర వ్యక్తమవుతున్నాయి. వివరాల్లోకి వెళితే లక్ష్మి కాలనీ పంచాయతీ పరిధిలోని దేవానగరం గ్రామం నుండి గత మూడు రోజులుగా గ్రావెల్ తూలకాలు యదేచ్ఛగా జరుగుతున్నప్పటికీ పట్టించుకునే నాధుడే లేకుండా పోయారు... ఆరా తీస్తే క్రీడా ప్రాంగణం చదును చేస్తున్నామని పంచాయతీ అధికారులు చెబుతున్నారు.. ఒకవైపు పంచాయతీ అభివృద్ధి పనుల కోసం లక్షలాది రూపాయలు ఖర్చు చేస్తున్నామని చెప్పే అధికారులు ఇలా ప్రైవేట్ రోడ్ల కోసం క్రీడా ప్రాంగణంలో తవ్వటమేంటని అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇసుక కాంట్రాక్టర్లతో కుమ్మక్కై అధికారులు ఇసుక ర్యాంపులకు బ్రాహ్మిన్ తరలిస్తూ సొమ్ము చేసుకుంటున్నారనే ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. ప్రభుత్వ భూముల్లో తవ్వకాలు జరుపుతున్న ప్రైవేటు వ్యక్తుల పెత్తనంపై ఎవరు నోరు మెదపడం లేదు. ఇసుక సొసైటీల మాటున మండలంలో జరుగుతున్న అక్రమ గ్రావెల్ రవాణాపై జిల్లా కలెక్టర్ స్పందించాలని, ఎటువంటి అనుమతి పత్రాలు లేకుండా అక్రమ తవ్వకాలకు పాల్పడుతున్న వారిపై చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు

## ప్రవళికది ప్రభుత్వ హాత్యే : సేవా దల్ కన్వీనర్ నాగరాజు



**నేలకొండపల్లి, అక్టోబర్ 14(మనం న్యూస్):** పోటీ పరీక్షలకు సిద్ధమవుతున్న ప్రవల్లిక ఆత్మహత్య ప్రభుత్వ హత్యేనని పాలేరు నియోజక వర్గ సేవా దళ్ కన్వీనర్ బచ్చలికూరి నాగరాజు ఆరోపించారు. వేలాది మంది విద్యార్థులు ఉద్యోగాలకు సిద్ధమవుతున్న నేపథ్యంలో పేపర్ లీకేజీ లు, రద్దు, వాయిదాలతో వారి ఆత్మస్థైర్యం దెబ్బతిందని ఆయన అన్నారు. శనివారం నేలకొండపల్లి లో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ....ప్రభుత్వ అసమర్థ పాలనతో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారని, గ్రూప్ 1 లో జవాబు పత్రాలు ఎక్కువ వచ్చాయని కోర్టు చీవాట్లు పెట్టినా టీ ఎస్ పీ ఎస్సీ కి సిగ్గుచేటని విమర్శించారు. ఈ ఎన్నికల్లో యువత తమ వాటితోనే కేసీఅర్ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## విద్యుత్ సరఫరాకు అంతరాయం

**సత్తుపల్లి అక్టోబర్ 14(మనం న్యూస్):** ఆదివారం ఉదయం 8 గంటల నుండి 11 గంటల వరకు సత్తుపల్లి సబ్ స్టేషన్ పరిధిలోని టౌన్– 2 ఫీడర్ మరమత్తులు,నిమిత్తం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని ఏఈ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. టౌన్ 2 పరిధి లో గాంధీ నగర్, ద్వారకపురి కాలనీ, రఘురాం హాస్పిటల్ రోడ్, లలితకుమారి హాస్పిటల్ రోడ్, జూపల్లి హాస్పిటల్ రోడ్, అయ్యగరిపేట, కల్పతరువు రోర్డ్, అవని వెంచర్, రామాలయం రోడ్ కాలనీ వినియోగదారులు సహకరించాలని ఏఓ కోరారు.

## తల్లి కూతురు అదృశ్యం





**బూర్గంపహాడ్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని నకిరిపేట గ్రామానికి చెందిన బానోత్ బేబీ అనే వివాహిత కూతురుతో సహా ఈ నెల 11న ఇంట్లో నుంచి వెళ్లి అదృశ్యమైనది. భర్త ఫిర్యాదు మేరకు బూర్గం పాడు పోలీసులు మిస్సింగ్ కేసు నమోదు చేసి ఆచూకీ కోసం గాలింపు చర్యలు చేపట్టారు. కుటుంబ సభ్యులు పలు బృందాలుగా ఏర్పడి తల్లి బిడ్డల కోసం గాలిస్తున్నారు. ఆచూకీ తెలిసిన వారు 8978137509 నెంబర్‌కు సమాచారం ఇవ్వాలని కుటుంబ సభ్యులు కోరుతున్నారు.

## నిరుద్యోగిని ప్రవళిక ఆత్మహత్యకు ప్రభుత్వమే బాధ్యత వహించాలి

..ఏఐఎస్ఎఫ్ డిమాండ్




**ఇల్లందు, అక్టోబర్ 14 (మనం న్యూస్):** హైదరాబాద్ అశోక్ నగర్ హాస్టల్ లో మరణించిన నిరుద్యోగిని ప్రవళిక మృతికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యులు హరీష్ గౌడ్ పేర్కొన్నారు. ఇల్లందు సిపిఐ కార్యాలయంలో శనివారం ఏ ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిఎస్పీఎస్సి లో జరుగుతున్న అవకతవకల మూలన, పరీక్షలు రద్దు చేయడం పోటీపడి రాసిన పరీక్షలు గ్రూప్ 4 లాంటి రిజల్ట్ రాకపోవడం గ్రూప్ 2 పరీక్షలు వాయిదా వేయడం ప్రభుత్వ నిర్లక్ష్యం మూలాన దొడ్డి దారిన ఉద్యోగాలు చేతులు మారుతున్నాయని మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న ప్రవళికకు తగిన న్యాయం చేసే వరకు పోరాటం సాగుతుందన్నారు. చనిపోయిన ప్రవళిక కు 25 లక్షల రూపాయల ఎక్స్గ్రేషియా ప్రకటించి వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం ఇవ్వాలని వారు డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పోలీసులు ప్రవర్తించిన తీరును వారి తీవ్రంగా ఖండించారు. పోలీసులంటే చట్టానికి అనుగుణంగా పనిచేయాలని, చట్టానికి వ్యతిరేకంగా పనిచేయడం కాదని ఈ సందర్భంగా వారు గుర్తు చేశారు. విద్యార్థులపై లాఠీచార్జికి తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని రాష్ట్ర ప్రభుత్వానికి కొమ్ముగాయడం ఇప్పటికైనా మానుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు విష్ణు సాయి ప్రవీణ్ కళ్యాణ్ నీరజ్ వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు...

## రైతులు ఇబ్బందులు చూసి స్పందించిన కందాళ

నీటిని విడుదల చేయించిన ఎంఎల్ఏ



**నేలకొండపల్లి, అక్టోబర్ 14(మనం న్యూస్):** మండలంలోని బోదులబండలో వరిపంటకు నీళ్లు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయాన్ని పాలేరు ఎమ్మెల్యే కందాళ ఉపేందర్ రెడ్డి దృష్టికి సర్పంచ్ అనగాని అనిత తీసుకెళ్లారు. ఎంఎల్ఏ వెంటనే స్పందించి 30, 31, 32, కాలువలకు 100 టీఎంసీల నీళ్లను విడుదల చేయించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏకు రైతులతో, గ్రామస్తులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## ముదిరాజ్ బజార్ లో ఘనంగా బతుకమ్మ సంబరాలు



**బూర్గంపహాడ్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల కేంద్రంలో ముదిరాజ్ బజార్ లో బతుకమ్మ పండుగ సంబరాలు అత్యంత వైభవంగా ప్రారంభమయ్యాయి. తెలంగాణ సంస్కృతికి ప్రతీక ప్రతి ఒక్క మహిళ అత్యంత భక్తిశ్రద్ధలతో రంగు రంగుల పూవ్వులను తీసుకువచ్చి రంగులు అద్ది పూలతో బతుకమ్మను పేర్చి బతుకమ్మలో గౌరమ్మని ప్రతిష్టించి పూజలు నిర్వహిస్తారు. అనంతరం ఆట పాటలతో తప్పెట తాళలాలతో మహిళలు అధిక సంఖ్యలో బతుకమ్మని ఎత్తుకొని నృత్యాలు చేస్తూ బతుకమ్మ ముత్యాలమ్మ గుడి ఆవరణలో చేరి పాటలు పాడుతూ బతుకమ్మ పాటలు పాడుతూ ఆటలు ఆడుతూ సందడి వాతావరణం నెలకొల్పారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు పిల్లలు తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచులకు ఎంగిలిపూల బతుకమ్మ పండగ శుభాకాంక్షలు

ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్



**ఇల్లందు, అక్టోబర్ 14 (మనం న్యూస్):** ఇల్లందు పట్టణ గ్రామీణ ప్రాంతాలలో ఎంగిలిపూల బతుకమ్మ వేడుకల్ని అత్యంత భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ మహిళలతో కలిసి బతుకమ్మ ఆడారు. తెలంగాణ సంస్కృతి , సాంప్రదాయలకు ఆడపడుచులు ఔన్నత్యానికి ప్రతీకైనా బతుకమ్మ పండుగను ఇల్లందు నియోజకవర్గ ఆడపడుచులు ప్రజలందరు సంతోషంగా జరుపుకోవాలని ఇల్లందు నియోజక వర్గం ఎమ్మెల్యే బానోత్ హరిప్రియ నాయక్ కోరారు. బతుకమ్మ పండుగా ప్రారంభోత్సవం సందర్భంగా నియోజకవర్గ ప్రజలకు ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ శుభాకాంక్షలు తెలియజేశారు. అమావాస్య నుండి తొమ్మిది రోజుల పాటు అడపచులు అందరూ కల్సి ఆడే గోప్ప పండగ బతుకమ్మ అని.. దేశంలోనే పూలను పూజించి, ప్రకృతి ని ప్రేమించే గొప్ప పండుగ బతుకమ్మ అని అలాంటి సంస్కృతి మన తెలంగాణ లో ఉందన్నారు.. మహిళలను గౌరవిస్తూ వారి ఔన్నత్యాన్ని చాటి చెప్పే గొప్ప పండుగ బతుకమ్మ అన్నారు. బీ ఆర్ ఎస్ ప్రభుత్వం వచ్చాక బతుకమ్మ పండుగను అధికారికంగా నిర్వహిస్తూ రాష్ట్ర పండుగగా గుర్తించిందన్నారు...ప్రతి ఏటా తెలంగాణ ప్రభుత్వ బతుకమ్మ కానుకగా ఆడపడుచులలు చీరల పంపిణీ చేస్తున్నామని చెప్పారు..ఈ పండుగను ప్రజలందరు వేడుకగా , ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని కోరారు ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మహిళా సంఘువిభాగం పట్టణ గ్రామీణ ప్రాంత ప్రజలు అత్యంత ఉత్సాహాలతో పాల్గొన్నారు.

## బసప్ప క్యాంపులో వైబవంగా ఎంగిలిపూల బతుకమ్మ



**బూర్గంపహాడ్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** బూర్గంపహాడ్ మండల పరిధిలోని సారపాక గ్రామపంచాయతీ లో గల బసప్ప క్యాంపులో ఆరవ సంవత్సరం బతుకమ్మ సంబరాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. పిల్లలు పెద్దలు అందరూ కలిసి బతుకమ్మకు పూజలు చేస్తూ నృత్యాలు పాటలకు అనుగుణంగా చేశారు. ఈ వేడుకలు శాంతి ,రేణుక, నాగలక్ష్మి ,రాజేశ్వరి, రాజీ ,లకుమా దేవి,స్రవంతి, స్వాతి ,దేవి తదితరులు పాల్గొన్నారు.

# తిరువూరు నుండి జమలాపురం వరకు తెలుగుదేశం నాయకుల పాదయాత్ర

**ఎర్రుపాలెం,అక్టోబర్ 14(మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడుని అక్రమంగా అరెస్టు చేసి రాజమండ్రి సెంట్రల్ జైల్లో పెట్టి నిర్బంధించటాన్ని నిరసిస్తూ, అక్రమ కేసులను ఎత్తివేసి త్వరగా విడుదల చేయాలని తిరువూరు మండలం మల్లెల గ్రామం నుండి జమలాపురంలో శ్రీ వెంకటేశ్వర స్వామి దేవస్థానం వరకు తెలుగుదేశం పార్టీ శ్రేణులు శనివారం పాదయాత్రగా వచ్చారు. పాదయాత్రగా వస్తున్న వారికి ఎర్రుపాలెం మండల తెలుగుదేశం నాయకులు దోమందల సామేలు ఆధ్వర్యంలో వేముల వెంకటేశ్వరరావు, బొగ్గుల సత్యనారాయణ రెడ్డి,పద్మ,పూర్ణచంద్రారెడ్డి, కొర్లపాటి శ్రీనివాసరావు, వీరవాచినేని వెంకట కృష్ణారావు వెంకటాపురం గ్రామం వద్ద సంఘీభావం తెలిపి జమలాపురం ఆలయం వరకు వారితో పాదయాత్ర చేశారు.ఈ కార్యక్రమంలో వాసం మునియ్య ప్రధాన కార్యదర్శి తెలుగుదేశం పార్టీ ఎన్టీఆర్ జిల్లా,పిట్టా చైతన్య తిరువూరు నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు, వనపర్ల డేవిడ్ రాజు మండల పార్టీ ప్రధాన కార్యదర్శి,వంట శ్రీలక్ష్మి మాజీ ఎంపీటీసీ, పొన్నెబోయిన నాగేశ్వరావు ఎన్టీఆర్ జిల్లా విభిన్న ప్రతిభావంతుల అధ్యక్షులు,మలమంటి ఏలియాబాబు ఎన్టీఆర్ జిల్లా టిడిపి ఎస్సీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి,సాదం నరసింహ రావు మండల తెలుగు యువత అధ్యక్షులు,గోసు శ్రీనివాసరావు నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి,కోలా ఈశ్వర్ నియోజకవర్గ ఐటీడీపీ కార్యదర్శి,వంట శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.



# వచ్చేది బిఆర్ఎస్ ప్రభుత్వమే

**తెల్లం వెంకట్రావు ని గెలిపించండి**
**భద్రాద్రి అభివృద్ధి నా బాధ్యత: రేగా కాంతారావు**

**భద్రాచలం, అక్టోబర్ 14( మనం న్యూస్):** వచ్చే ఎన్నికల్లో బిఆర్ఎస్ ప్రభుత్వమే మళ్లీ ఏర్పడుతుందని, గత ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీకి ఓటు వేయని వ్యక్తులు ఈరోజు బాధపడుతున్నారు. భద్రాచలం అభివృద్ధి చెందాలంటే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి తెల్లం వవెంకట్రావు ని గెలిపించాలని, అభివృద్ధి చేసే బాధ్యత నాదని ప్రభుత్వ రేగా కాంతారావు పేర్కొన్నారు. శనివారం నాడు బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ భద్రాచలం పట్టణం అభివృద్ధి చెందాలంటే అది బిఆర్ఎస్ పార్టీతోనే సాధ్యమన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన ప్రదాత కెసిఆర్ మళ్లీ మూడోసారి ముఖ్యమంత్రి అవుతారని ఆయన స్పష్టం చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో మహిళలు మంచినీటి కోసం దూర ప్రాంతాలకు వెళ్లే వారని నేడు ఇంటింటికి నల్ల ఇచ్చిన ఘనత కేసీఆర్ ది అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అనేక సంక్షేమాలు పథకాలు ప్రవేశపెట్టి ప్రజలకు వాటిని అందే విధంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కృషి చేశారు. రైతులకు రుణమాఫీ, మద్దతు ధర కల్పించారు అని ఆయన తెలిపారు. భద్రాచలం పట్టణంలో 2,200 ఇల్లులు మంజూరు చేయిస్తే ప్రతిపక్షాలు అడ్డుకున్నాయని ఆయన విమర్శించారు. రాష్ట్రంలోని 33 జిల్లాలలో 33 జిల్లా కలెక్టర్ రేట్లు, 33 మెడికల్ కాలేజీలు ఏర్పాటు చేసిన ఘనత కెసిఆర్ కె దక్కుతుందని ఆయన అన్నారు. నేడు తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు ప్రభుత్వ వైద్యం అందుతుందని, 38 కోట్ల తో కరకట్ట నిర్మాణానికి నిధులు ప్రభుత్వం మంజూరు చేసిందని, భద్రాచలం, బూర్గంపాడు రెండు వైపులా పూర్తిస్థాయిలో కరకట్ట నిర్మాణం జరిపేందుకు నిపుణుల ప్రణాళికలు సిద్ధం అయ్యాయని ప్రభుత్వం వచ్చిన వెంటనే నిర్మాణం చేపడతామని ఆయన తెలిపారు. వచ్చే ఎన్నికల్లో స్థానిక అభ్యర్థి తెల్లం వెంకట్రావు ని గెలిపిస్తే భద్రాచలం అభివృద్ధి పూర్తి స్థాయిలో చేసే బాధ్యత నాది అని రేగా కాంతారావు స్పష్టం చేశారు. ఈ విలేకరుల సమావేశంలో ఎమ్మెల్యే అభ్యర్థి తెల్లం వెంకట్రావ్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు అరికెళ్ల తిరుపతిరావు, కొండిశెట్టి కృష్ణమూర్తి, రమాకాంత్, నవాబ్, తెలంగాణ తొలి తరం ఉద్యమ నాయకులు,సీనియర్ పార్టీ నాయకులు తిప్పన సిద్దులు, రమేష్ గౌడ్, బొలిశెట్టి రంగారావు, రాజీవ్, రమాకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడాలి

**దసరా సంక్రాంతి గంగిరెద్దులు.. నువ్వు నీ పార్టీ నాయకులు**
**భద్రాచలం నియోజకవర్గ ప్రజలను పదేళ్లు మోసం చేసింది చాలదా..?**
**రేగా కాంతారావుపై ఎమ్మెల్యే పొదెం వీరయ్య ఫైర్**

**భద్రాచలం, అక్టోబర్ 14( మనం న్యూస్ ):** బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, తెలంగాణ రాష్ట్ర చీఫ్ విప్ రేగా కాంతారావు తన పై చేసిన విమర్శలకు భద్రాచలం శాసనసభ్యులు పొదెం వీరయ్య ఘాటైన సమాధానమిచ్చారు. బీఆర్ఎస్ పార్టీ ప్రభుత్వంలో ప్రభుత్వ విప్ గా, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడిగా ఉండి భద్రాచలానికి నువ్వు చేసింది ఏంటి, నీ వల్ల ఒరిగిందేంటి, ,ఈ ఒక్కసారి అవకాశం ఇవ్వండి భద్రాచలం అభివృద్ధి చేసి చూపిస్తామని అంటున్న బీఆర్ఎస్ పార్టీ నాయకులు పదేళ్లు అధికారంలో ఉండి మీరు భద్రాచలానికి ఏం చేశారు, ప్రజల్ని ఎలా మోసం చేశారో కూడా చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. భద్రాచల పట్టణానికి ఐదు గ్రామపంచాయతీలు కలిపేది పోయి ఉన్న ఒక్క గ్రామ పంచాయతీని మూడు ముక్కలుగా చీల్చేస్తుంటే కూడా నోరు మెదపలేని మీరు ఏదో అభివృద్ధి చేస్తారని మళ్ళీ ప్రజల్ని మోసం చేయడానికి దిగి వచ్చారా అని ప్రశ్నించారు. బీసీ బందు ,గృహలక్ష్మి ,మైనారిటీ బందు, దళిత బంధు పేర్లు చెప్పి ఎంతమంది అమాయక పేద ప్రజలను మోసం చేశారు, మభ్యపెట్టారని విమర్శించారు. కనీసం అర్హులైన పేద ప్రజలకు పెన్షన్లు రేషన్ కార్డులు కూడా ఇవ్వలేని చేతగాని ప్రభుత్వం భద్రాచలాన్ని ఏదో ఉద్ధరిస్తుందంటే ఇంకా నమ్మి మోసపోయే ప్రజలు ఎవరు ఇక్కడ లేరని అన్నారు. రాములవారి ఆలయ అభివృద్ధికి ఇస్తానన్న 100 కోట్లు ఇవ్వకపోగా 10 సంవత్సరాలుగా కనీసం ఆలయ ట్రస్ట్ బోర్డు కమిటీ కూడా వేయని చేతగాని ప్రభుత్వం భద్రాచలాన్ని అభివృద్ధి చేస్తుందా అని విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఐటీడీఏలలో పెట్టాల్సిన పాలకమండలి సమావేశాన్ని కూడా భద్రాచలం ఐటీడీఏలో కాలవ్యవధి లో పెట్టకుండా గిరిజన ప్రజలను మోసం చేసింది మీ ప్రభుత్వం కాదా అని ప్రశ్నించారు. ఎన్నిసార్లు మొత్తుకున్నా.... ఇంతమంది గంగిరెద్దుల వలె భద్రాచలాన్ని ఉద్ధరించడానికి వస్తున్న నాయకులు భద్రాచల ఏరియా ఆసుపత్రిలో డాక్టర్ల కొరతను ఎందుకు తీర్చలేకపోయారని ప్రశ్నించారు. ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రిగా ఉండి కూడా నాలుగు రాష్ట్రాల సరిహద్దు ప్రాంతమైన భద్రాచల పట్టణ బస్టాండ్ ను కూడా అభివృద్ధి చేసుకునే పరిస్థితి లేని నాయకులు ఈరోజు ముందుకు వచ్చి మాట్లాడటం సిగ్గుచేటని అన్నారు. రేగా కాంతారావు కాంగ్రెస్ పార్టీలో పుట్టి పెరిగిన నువ్వు తల్లిపాలు తాగి రొమ్ము గుద్దే మనస్తత్వం తో...ఏమాత్రం సిగ్గులేకుండా కన్నతల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని మోసం చేసి ఇవాళ విమర్శించే స్థాయికి దిగి వచ్చావా అని ఘాటుగా విమర్శించారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు సరెళ్ళ నరేష్, టిపిసిసి సభ్యులు బుడగం శ్రీనివాస్, జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు చింతిరాల రవికుమార్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు భోగాల శ్రీనివాస్ రెడ్డి, అడబాల వెంకటేశ్వరరావు, బలుసు సతీష్, లంకా శ్రీనివాసరావు బంధం శ్రీనివాస్ గౌడ్,కనుబుడ్డి దేవ,బత్తుల తిరుపతయ్య ,పందాల సరిత పిలకా వెంకటరమణారెడ్డి అరిఫ్ తుమ్మల రాణి కళ్యాణి పాల్గొన్నారు.



# బీఎస్పీ గెలుపు కోసం కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలి

**– బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి కొత్తగూడెం ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్**



**భద్రాద్రి కొత్తగూడెం, అక్టోబర్ 14 (మనంప్రతినిధి):** కొత్తగూడెం నియోజకవర్గంలో బీఎస్పీ గెలుపు కోసం ప్రతీ ఒక్క నాయకుడు, కార్యకర్తలు సైనికుల్లా పని చేయాలని బహుజన్ సమాజ్ పార్టీ కొత్తగూడెం నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి యెర్రా కామేష్ పిలుపునిచ్చారు. శనివారం పార్టీ కార్యాలయంలో జరిగిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అధికార పార్టీలోని వర్గ విబేధాలు, కాంగ్రెస్ లోని కుమ్ములాటలు, కమ్యూనిస్టులు ఒంటరిగా పోటీ చేసే సత్తా లేక పొత్తుల కోసం పడుతున్న ఆరాటం ఇవ్వన్నీ ప్రజలకు వివరించాలన్నారు. నాలుగున్నర ఏండ్లుగా అధికార పార్టీ ఎమ్మెల్యే, ఆయన తనయుడు, అధికార పార్టీ ప్రజాప్రతినిధులు, అనుచరులు చేస్తున్న భూకబ్జాలు, అవినీతి, అరాచకాలపై నిరంతరం ప్రజల కోసం పోరాడుతున్న తనకు రానున్న ఎన్నికల్లో పట్టం కట్టాలని కోరారు. నియోజకవర్గంలో వేల కోట్ల రూపాయల అభివృద్ధి నిధులు కేవలం కాగితాలకే పరిమితమయ్యాయని విమర్శించారు. అభివృద్ధి అంటే ప్రజలకు చేరువ కావాలి కానీ బీఆర్ఎస్ పాలనలో అభివృద్ధి నిధులు అధికార పార్టీ నాయకుల జేబుల్లోకి వెళ్ళాయని ఆరోపించారు. కొత్తగూడెం నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే ఒక్కసారి బీఎస్పీకి అవకాశం ఇవ్వాలని, ప్రజా జీవితంలో అనేక ఒత్తిడిలను తట్టుకొని నిత్యం ప్రజా పోరాటాలు చేస్తున్న తనకు ఒకసారి ఎమ్మెల్యేగా అవకాశం ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ఈకార్యక్రమంలో జిల్లా సలహాదారు గంధం మల్లికార్జున్ రావు,సాయి, జిల్లా సహాయ కార్యదర్శి చేనిగారాపు నిరంజన్ కుమార్,అసెంబ్లీ ప్రధాన కార్యదర్శి అల్లకొండ శరత్ తదితరులు పాల్గొన్నారు.

# పేలుడు పదార్థాలు తరలిస్తూ, మావోయిస్టుల సానుభూతిపరులు అరెస్ట్




**భద్రాచలం, అక్టోబర్ 14( మనం న్యూస్):** శనివారం ఉదయం సుమారు 05.00 గంటల సమయం లో భద్రాచలం టౌన్ ఎస్.ఐ. సిబ్బంది భద్రాచలం టి ఎస్ ఆర్ టి సి బస్ స్టాండ్ లో చెకింగ్ చేయుచుండగా, 7 వ నంబరు ఫ్లాట్ ఫామ్ వద్ద ముగ్గురు వ్యక్తులు 3 సంచులలో ప్రేలుడు పదార్థాలు కలిగి అనుమానాస్పదంగా సంచరించుచుండగా వారిని అదుపులోకి తీసుకున్నట్లుఏఎస్పీ పంకజ్ తెలిపారు. అరెస్టు కాబడిన నిషేధిత సిపిఐమావోయిస్టు పార్టీ కొరియర్ ,సానుభూతి పరుల వివరములు ఇలా ఉన్నాయి. గుంజి విజయ్,తండ్రి దాసు, గ్రామం నాయకులు కొత్తూరు చర్ల మండలం, బొంత నవీన్, తండ్రి,వొదేలు, గ్రామం వంగర, భీందేవరపల్లి మండలం, హన్మకొండ జిల్లా.భూక్యా నవీన్ తండ్రి వీరు, గ్రామం బడితండ, నెల్లికుదురు మండలం, మహబూబాబాద్ జిల్లా వీరిలో గుంజి విజయ్ గత 5 సంవత్సరాలుగా నిషేదిత మావోయిస్ట్ లకు కొరియర్ గా పనిచేస్తు వారికి కావలసిన ప్రేలుడు పదార్దాలు సరఫరా చేస్తున్నాడు. బొంత నవీన్ ప్రేలుడు పదార్థాల షాప్ యజమాని. ఇతను మహబూబాద్ జిల్లా శనిగాపురం లో తిరుమల ఏజెన్సీ పేరుతో షాప్ నడుపుతూ గతం లో ప్రేలుడు పదార్దాలను గుంజి విజయ్ కు భూక్యా నవీన్ మధ్యవర్తిత్వం ద్వారా అమ్మినాడు. అట్టి వాటిని గుంజి విజయ్ నిషేదిత మావోయిస్ట్ లకు అందచేసినాడు. మళ్ళీ నిషేదిత మావోయిస్ట్ ల ఆదేశాల ప్రకారం, గుంజి విజయ్, బొంత నవీన్ ,భూక్యా నవీన్ లు ప్రేలుడు పదార్థాలు నిషేదిత సి పి ఐ మావోయిస్ట్ పత్రిక ప్రకటనల ప్రతులతో మావోయిస్ట్ లను కలిసి వారికి ప్రేలుడు పదార్దాలు అప్పగించి మావోయిస్ట్ లతో ప్రేలుడు పదార్దాలు సరఫరా చేయటానికి వొప్పందం కుదుర్చుకోవటానికి ఛత్తీస్గడ్ అటవీ ప్రాంతానికి చర్ల మీదుగా వెళ్ళటానికి భద్రాచలం బస్ స్టాండ్ లో బస్ కోసం వేచి ఉన్న సందర్భంలో ముగ్గురిని పట్టుకున్నట్లు తెలిపారు. ప్రేలుడు పదార్థాలతో పట్టుబడిన ముగ్గురి పై భద్రాచలం టౌన్ పోలీస్ స్టేషన్ నందు పేలుడు పదార్థాల చట్టం, ఉపా చట్టం, ఐపీసీ ప్రకారం పలు సెక్షన్ల కింద కేసు నమోదు చేసి అరెస్టు చేయడం జరిగింది. వీరిని జ్యుడీషియల్ రిమాండ్ నిమిత్తం భద్రాచలం కోర్ట్ నకు తరలించడం జరుగుతుంది.ప్రజలు ఎవరు కూడా భయభ్రాంతులకు బెదిరింపులకు గురై మావోయిస్టు పార్టీ నిర్వహిస్తున్న బలవంతపు మీటింగ్లకు వెళ్లరాదని, పోలీసులు మీకు ఎల్లప్పుడూ మీ రక్షణ నిమిత్తం అందుబాటులో ఉంటారని తెలియజేసారు.

# పొన్నాల పై రేవంత్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు

- రేవంత్ రెడ్డిని రాష్ట్రంలో తిరగనివ్వం.. ఖమ్మంలో అడ్డుకొని తీరుతాం
- మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరావు
- రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం




**ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్)**: రాజకీయ కురువృద్ధుడు, హ్యాట్రిక్ తో పాటు నాలుగుసార్లు ఎమ్మెల్యేగా, 12 ఏళ్లు మంత్రిగా, పిసిసి అధ్యక్షుడిగా పనిచేసిన బీసీ నేత, మున్నూరుకాపు సంఘ నాయకులు పొన్నాల లక్ష్మయ్యను అగ్రకుల అహంకారంతో అవమానకరంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఖబర్దార్..! నీ వ్యాఖ్యలు వెనక్కు తీసుకుని క్షమాపణ చెప్పకపోతే నిన్ను రాష్ట్రంలో తిరగనివ్వం ఖమ్మంలో అడ్డుకొని తీరుతామని మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు పారా నాగేశ్వరరావు హెచ్చరించారు. పొన్నాల లక్ష్మయ్యపై అగ్రకుల అహంకారి రేవంత్ రెడ్డి అవమానకర వ్యాఖ్యలకు నిరసనగా శనివారం ఖమ్మం నగరంలోని మయూర్ సెంటర్లో మున్నూరుకాపు సంక్షేమ సంఘం జిల్లా కమిటీ, యువజన కమిటీ ఆధ్వర్యంలో ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్ నుండి మయూరి సెంటర్ వరకు ర్యాలీగా వెళ్లి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షులు పార నాగేశ్వరావు మాట్లాడుతూ.. రాష్ట్రంలో అత్యధిక జనాభా కలిగిన బీసీలను అగ్రకుల అహంకారంతో రేవంత్ రెడ్డి లాంటి వాళ్లు అణిచివేయాలని చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బీసీలంతా ఐక్యమైతే మీ స్థానం ఎక్కడో గుర్తు చేసుకోవాలన్నారు. తెలంగాణ సాయుధ పోరాటంలో దొరలకు, గడిలకు వ్యతిరేకంగా మున్నూరుకాపులు పోరాడారని గుర్తు చేశారు. మున్నూరుకాపులకు సముచిత స్థానం కల్పించి, సహకరిస్తే వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటామన్నారు. బిజెపి నుండి టిడిపికి, టిడిపి నుండి కాంగ్రెస్ కు మారిన రేవంత్ రెడ్డి నిజాయితీగా పనిచేసిన కాపులను అవమానపరంగా మాట్లాడడం సిగ్గుచేటన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడుగా, నిజాయితీపరుడుగా మంచి పేరున్న బండి సంజయ్ ను ఇదే అగ్రకుల అహంకారంతో తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. అగ్రకుల అహంకారంతో బీసీలపై అనుచిత వ్యాఖ్యలు చేస్తే తగిన గుణపాఠం తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సుడా చైర్మన్ బచ్చు విజయకుమార్, మున్నూరు కాపు సంఘం ఎపెక్స్ కమిటీ రాష్ట్ర కన్వీనర్ సర్దార్ పుట్టం పురుషోత్తం, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ పొన్నం వెంకటేశ్వరావు, మద్దూరి పూర్ణచంద్రరావు, కార్పొరేటర్ రాపర్తి శరత్, మాజీ కార్పొరేటర్ మాటేటి నాగేశ్వరరావు, పాల్వంచ రామారావు, గోళ్ళ వెంకట్, యువజన నాయకులు రాపర్తి రాజా, పారా ఉదయ్, పసుపులేటి వెంకట్, గోరెంట్ల రవి, ఆకుల సాయి, పాల్వంచ రాజేష్, నానబాల హరీష్, నాగసాయి శేఖర్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

# బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

- కాపు కులసంఘ నాయకులు తమ లైన్ దాటొద్దు
- పార్టీ పరమైన అంశాలను కులానికి అంటగటొద్దు
- కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ ది
- ప్రాధాన్యత కల్పించకుంటే పొన్నాల డీసీసీ నుంచి పీసీసీ వరకు ఎలా ఎదిగారు...?
- రేవంత్ రెడ్డి బీసీలను.. కాపులను విమర్శించలేదు
- కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసిన పొన్నాలను మాత్రమే వేలెత్తి చూపారు



**ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్)**: బీఆర్ఎస్ ప్యాకేజీకి ఆశపడే జిల్లా కాపు కులసంఘ నాయకులు రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారని మున్నూరు కాపు యువజన విభాగం జిల్లా నాయకులు నరాల నరేష్ మోహన్ నాయుడు ఆరోపించారు. రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేయడాన్ని ఖండిస్తూ ఖమ్మంలోని పొంగులేటి క్యాంపు కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆ సంఘ నాయకులు మొగిలిశెట్టి సరేష్, గంగిశెట్టి శ్రీనివాస్ నాయుడు, శీరంశెట్టి వేణు పటేల్, విప్లవ్ కుమార్ పటేల్ తో కలిసి మాట్లాడారు. సుమారు 40ఏళ్ల పాటు పార్టీలో ఉండి పార్టీ పదవులే కాకుండా పార్టీ అధికారంలో ఉన్నప్పుడు ఎమ్మెల్యేగా, మంత్రిగా ఎన్నికై ఎంతో లబ్ధిపొందిన పొన్నాల ఇప్పుడు స్వలాభం కోసం పార్టీకి రాజీనామా చేశారని విమర్శించారు. కాపులకు పెద్దపీట వేసిన చరిత్ర కాంగ్రెస్ దేనని తెలిపారు. లేకపోతే డీసీసీ నుంచి పీసీసీ వరకు పొన్నాల ఎలా ఎదిగేవాడని ప్రశ్నించారు. రేవంత్ రెడ్డి బీసీలను కానీ కాపులను కానీ విమర్శించలేదని కేవలం కాంగ్రెస్ ద్రోహి పొన్నాలను మాత్రమే విమర్శించారన్నారు. కాపు కుల సంఘ నాయకులు ఎవరూ తమ లైన్ దాటొద్దని పేర్కొన్నారు. కులం పరంగా ఎవరైనా తమను విమర్శిస్తే అందుకు తాము కూడా ముందుండి కొట్లాడతామని కానీ ఇక్కడ విమర్శించింది ఓ అవకాశవాదినేనని దానిని ఇంత రాద్ధాంతం చేయావల్సిన అవసరం లేదని సూచించారు. కాపు కుల సంఘ నాయకులుగా ఆ కుల సంఘానికే ప్రాధాన్యత ఇవ్వండి అంతేగానీ అధికార పార్టీ పదవులకో, లేక వారి ప్యాకేజీకో కక్కుర్తి పడి పార్టీ పరమైన అంశాలను కులాలకు అంటగట్టొద్దని హెచ్చరించారు. అస్సలు ఆ పార్టీయే రాబోయే ఎన్నికల్లో అధికారంలోకి రానప్పుడు మీరు ఎలా ఆ పార్టీ పదవుల కోసం ఆశపడుతున్నారో అర్థం కావడం లేదని ఎద్దేవా చేశారు. కాపు కులస్తులు ఎవరూ బీఆర్ఎస్ మాయలో పడొద్దని రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీనే అధికారంలోకి వస్తుందని కాపులతో పాటు బీసీలుగా ఉన్న అన్ని కులాల వారికి సరైన న్యాయం చేకూరుస్తుందని హామీ ఇచ్చారు.

# వైఎస్ఆర్ టిపి వైరా అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్న మేడా విజయ్ కుమార్

**ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్)**: హైదరాబాద్ లోటస్ పాండ్ లో శనివారం ఆదివాసీ గిరిజన నాయకుడు నేషనల్ ట్రైబల్ ఫెడరేషన్ తెలంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ మేడా విజయ్ కుమార్ వైఎస్ఆర్ టిపి వైరా అసెంబ్లీ అభ్యర్థిగా దరఖాస్తు చేసుకున్నారు. వైఎస్ఆర్ టిపి లోటస్ పాండ్ ఆఫీస్ ఇంచార్జ్ లింగా రెడ్డికి దరఖాస్తు అందజేశారు. అనంతరం మేడా మాట్లాడుతూ ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత మూడో పర్యాయం ఎలక్షన్ కి వెళ్తున్న సమయంలో కూడా తెలంగాణా రాష్ట్రంలో 12 ఎస్టీ నియోజకవర్గాల్లో ఒక్కటంటే ఒక్క సిటు కూడా ఆదివాసీ గిరిజనులు గా పిలువబడుతున్న ఎరుకలు కులస్తులకు కెటాయించాలేదన్నారు. వైయస్ఆర్ టిపి పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలమ్మ తమ వర్గానికి తప్పకుండా న్యాయం చేస్తారని ఆశిస్తున్నామని మేడా తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా నుంచి మేడా అనుచరులు మిత్రులు



శ్రేయోభిలాషులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఖమ్మం రూరల్ లో పొంగులేటి ప్రసాద్ రెడ్డి పర్యటన



**ఖమ్మం రూరల్, అక్టోబర్ 14(మనం న్యూస్)**: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఖమ్మం రూరల్ మండలంలో శనివారం పర్యటించారు. పర్యటనలో భాగంగా ఆరెకోడు గ్రామానికి చెందిన గునిగంటి లింగమ్మ మృతి చెందగా ఆమె మృతదేహాన్ని సందర్శించి నివాళులు అర్పించారు. కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు. అదే విధంగా నాయుడుపేట గ్రామంలో అనారోగ్యంతో బాధ పడుతున్న పలువురిని పరామర్శించి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కల్లెం వెంకటరెడ్డి, భైరు హరినాధ్ బాబు, సూదగాని ఉపేందర్, ఉప్పగండ్ల ప్రసాద్, ఏనుగు వెంకటరెడ్డి, అజ్మీరా అశోక్, గునిగంటి రమేష్, కుసుమ రాజా, గునిగంటి గాంధీ, బాబు, గుండా మల్లయ్య, యర్రంశెట్టి వెంకటరమణ, సూదగాని జగదీష్, కర్లపూడి భద్రకాళి, గునిగంటి సురేష్ తదితరులున్నారు.

# నిరుద్యోగ విద్యార్థిని ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యే..

... నిరుద్యోగులపై లాఠీచార్జ్ హేయమైన చర్య

... మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలి విద్యార్థులపై పెట్టిన కేసులను ఎత్తివేయాలి

.. ఎస్ఎఫ్ఐ ఖమ్మం జిల్లా కార్యదర్శి టీ ప్రవీణ్



**ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్)**: గ్రూపు-2 పరీక్ష వాయిదా పడిందని మనస్థాపానికి గురై హైదరాబాద్ అశోక్ నగర్ లో ప్రైవేట్ హస్టల్ లో ఆత్మహత్య చేసుకోని చనిపోయిన నిరుద్యోగ విద్యార్థీనీ ప్రవళిక ఆత్మహత్య ముమ్మాటికి ప్రభుత్వ హత్యేనని భారత విద్యార్థి ఫెడరేషన్(ఎస్ఎఫ్ఐ) ఖమ్మం జిల్లా కార్యదర్శి టి.ప్రవీణ్ తెలిపారు. రాష్ట్రంలో గత సంవత్సరం కాలంలో ఇది 8వ నిరుద్యోగుల ఆత్మహత్య అని, సరైన ప్రణాళిక లేకుండా రాష్ట్రంలో టీఎస్పీఎస్సీ వ్యవరిస్తుందని తెలిపారు. పరీక్ష నిర్వహణలో లోపభూయిష్టంగా ఉందని, దానికి తోడు పారదర్శకంగా నిర్వహించకపోవడం లాంటివి జరుగుతుంటే మళ్ళీ సమయాన్ని పోడిగించడం అంటే ఆర్థిక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. కోచింగ్ సెంటర్లకు లక్షల రూపాయలు చెల్లించి, హస్టల్స్ లో వేలాది రుపాయాలు ఖర్చు చేస్తూ నిరుద్యోగులు చదువుకుంటున్నారని, వారీ ఇబ్బందులు ఈ ప్రభుత్వం పట్టించుకోవడం లేదని, అధికారం కోసం ఇస్తున్న ప్రాధాన్యత కనీసం విద్యార్థి, నిరుద్యోగులకు భరోసా కల్పించడం లేదని తెలిపారు. పోన్నాల ఇంటికెళ్లిన కెటిఆర్ ,విద్యార్థి మరణిస్తే కనీసం వారి కుటుంబానికి భరోసా ఇచ్చే సమయం లేదా అని ప్రశ్నించారు. మృతురాలి కుటుంబానికి న్యాయం చేసి ఆదుకోవాలని డిమాండ్ చేశారు. నిరుద్యోగుల పై పెట్టిన కేసులను ఎత్తివేయాలన్నారు. నిరుద్యోగులకు మద్దతుగా ఎస్ఎఫ్ఐ నిలుస్తుందని ,రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు చేస్తామని తెలిపారు.

# ఎంపీటీసీ ఏనుగుల మాలతి-శ్రీధర్ కుటుంబాన్ని పరామర్శించిన కందాళ



**తిరువులాయపాలెం, అక్టోబర్ 14 (మనం న్యూస్)**: తిరుమలాయపాలేం మండలం బీరోలు గ్రామ ఎంపీటీసీ ఏనుగుల మాలతి అత్త రామేశ్వరమ్మ ఇటీవల మరణించిన విషయం తెలుసుకున్న ఎంఎల్ఏ కందాళ ఉపేందర్‌రెడ్డి శనివారం బీరోలులోని ఆమె స్వగృహంలో చిత్రపటానికి పూల వేసి, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. వారి కుమారుడు శ్రీధర్ ని ఓదార్చి మనోధైర్యాన్ని కల్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ వంచర్ల అలివేలమ్మ, సత్యనారాయణరెడ్డి, ఏలూవారి గూడెం సర్పంచ్ దేవరం దేవేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ప్రియదర్శిని డిగ్రీ పి.జి. కళాశాల లో ఘనంగా ఫ్రెషర్స్ డే పార్టీ వేడుకలు

**ఖమ్మం రూరల్, అక్టోబర్ 14(మనం న్యూస్):** ఖమ్మం నగరం లోని ప్రియదర్శిని డిగ్రీ పి.జి. కళాశాల లో బి.సి.ఎ. మొదటి సంవత్సర విద్యార్థినులను రెండోవ సంవత్సర, మూడోవ సంవత్సర విద్యార్థినులు స్వాగతించారు. ఫ్రెషర్స్ వేడుకలను అంగరంగ వైభవంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా కళాశాల ఛైర్మన్ డాక్టర్ కాటేపల్లి నవీన్ బాబు మాట్లాడుతూ ఖమ్మం గుమ్మం లో ప్రతిష్టాత్మకంగా ప్రియదర్శిని డిగ్రీ కాలేజ్ లో బి. సి. ఎ కోర్స్ ను స్థాపించామని, ఈ కోర్సును అభ్యసించడం ద్వారా కంప్యూటర్ సైన్స్లో బలమైన పునాదిని నిర్మించడంలో సహాయపడుతుందని అన్నారు. ప్రోగ్రామింగ్ లాంగ్వేజ్లు, డేటా స్ట్రక్చర్లు, అల్గారిథమ్లు, కంప్యూటర్ నెట్వర్క్లు, ఇతర ముఖ్యమైన కాన్సెప్ట్ల గురించి లోతైన జ్ఞానాన్ని పొందుతారని, బిటెక్ చేసిన వారితో సమానంగా ఉద్యోగాలు పొందుతారని, ఐటీ రంగంలో కూడా విస్తృతమైన కెరీర్ అవకాశాలు ఉన్నాయని, సి++, జావా, పైథాన్ వంటి అన్ని ప్రధాన ప్రోగ్రామింగ్ భాషలతో పాటు సాధించాలని కోరారు. డేటా స్ట్రక్చర్లు, డేటాబేస్లు, అల్గారిథమ్లు, వివిక్త గణితం, ఆపరేటింగ్ సిస్టమ్లు మొదలైన వాటిని అన్వేషించడం ద్వారా కంప్యూటర్ అప్లికేషన్ల సూక్ష్మ నైపుణ్యాలను అర్థం చేసుకోవడం వల్ల ఉజ్వలమైన కెరీర్ ను పొందటం జరుగుతుందని తెలిపారు. బిసిఎ చదివినవారికి వెబ్ డెవలపర్, సాఫ్ట్వేర్ టెస్టర్, సాఫ్ట్వేర్ డెవలపర్, నెట్వర్క్ అడ్మినిస్ట్రేటర్, వెబ్ డిజైనర్, కంప్యూటర్ ప్రోగ్రామర్, సిస్టం ఇంజనీర్, సిస్టం అనలిస్ట్ మొదలగు వాటిలో ఉద్యోగాన్ని సాధించడం




జరుగుతుందని తెలిపారు. ఈ సందర్భంగా విద్యార్థినులు ఆటపాటలతో అలరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి డిగ్రీ మరియు పీజీ కళాశాల ప్రిన్సిపల్ రామారావు, ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బి గోపాల్ , ఇంజనీరింగ్ కళాశాల అకాడమిక్ డైరెక్టర్ అట్లూరి వెంకటరమణ, సి ఎస్ సి హెచ్ ఓ డి నరసింహారావు , ఎంబీఏ హెచ్ ఓ డి డాక్టర్ విజయలక్ష్మి , బీసీఏ ఇన్చార్జ్ హరికృష్ణ, వివిధ విభాగాల అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నా బిడ్డను కావాలనే హత్య చేశారు

-ప్రేమ పేరుతో నా బిడ్డను చంపి నా కుటుంబానికి దూరం చేశారు
-పోలీసుల విచారణలో నిజ నిర్ధారణలు తెలియాలి
-ఆత్మహత్య చేసుకున్న నిండు గర్భిణి స్వప్న తల్లి, తమ్ముడు పలు ఆరోపణలు



**పినపాక, అక్టోబర్ 14(మనం న్యూస్):** పినపాక మండలం బోటిగూడెం పంచాయతీ మడతన కుంట గ్రామానికి చెందిన కారం స్వప్న (28) బి టి పి ఎస్ లో జేపీఏగా విధులు నిర్వహిస్తూ ఈ నెల 4న ఉప్పాక గ్రామంలో తన ఇంటిలో ఆత్మహత్యకు పాల్పడిన సంఘటన విధితమే.. ఈ సంఘటనపై స్వప్న తల్లి కారం అన్నపూర్ణ, తమ్ముడు కారం నవీన్ స్పందించి ప్రేమ పేరుతో స్వప్నను కాలేవరు సాయికుమార్ (29) వెంబడించి ప్రేమ వివాహం చేసుకుని, పథకం ప్రకారమే హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని ఆరోపించారు. శనివారం విలేకరుల సమావేశంలో తమ గోడును వెల్లడించారు. ప్రేమ వివాహం చేసుకొని సంవత్సరం కాకముందే నిండు గర్భిణి అని కూడా చూడకుండా తన కూతురును మానసికంగా హింసించి మరొక్క మహిళతో అక్రమ సంబంధం పెట్టుకొని నిత్యం వేధించాడని తెలిపారు. అక్టోబర్ 4న విధులు నిర్వహిస్తున్న తన కూతురు స్వప్నను ఇంటికి రప్పించి సాయికుమార్ పథకం ప్రకారం హత్య చేసి ఆత్మహత్యగా చిత్రీకరించాడని ఆరోపించారు. అనంతరం భయభ్రాంతులకు గురై సాయి కుమార్ సైతం పురుగుమందు తాగి ఆత్మహత్యకు పాల్పడినట్లు వారు తెలిపారు. హత్య కు గల కారణాలు పోలీసుల విచారణలో వెల్లడించాలని, అలాగే పోస్టుమార్టం రిపోర్ట్ లో సైతం నిజ నిజాలు బహిర్గతం అవుతాయని కుటుంబ సభ్యులు వెల్లడించారు. తన కూతురుకు ఉద్యోగం వచ్చిన సంతోషం మరవకముందే తమ కుటుంబానికి దూరం చేశాడని కన్నీరు మున్నీరుగా విలపించారు. పోలీసులు, ప్రభుత్వం తమకు కుటుంబానికి న్యాయం చేయాలని వారు కోరారు.

## పోలీస్ ఉద్యోగానికి ఎంపికైన యువతి యువకులకు సన్మానం

**ఆళ్లపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్):** తెలంగాణ ప్రభుత్వం ఇటీవల విడుదల చేసిన పోలీస్ కానిస్టేబుల్ పరీక్ష ఫలితాలలో ఉత్తీర్ణులై ఉద్యోగం సాధించిన గుండాల, ఆళ్లపల్లి మండలలకు చెందిన నరెడ్ల ప్రశాంత్, పునేం సునీల్, గుండెబోయిన రాకేష్, ఇర్ప కల్పనలను గుండాల మండలం యాపలగడ్డ గ్రామానికి చెందిన సివిల్ విద్యార్థి పాయం సుధాకర్ శనివారం శాలువలతో సన్మానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని ప్రతి ఒక్క యువతీ యువకులు వీరిని ఆదర్శంగా తీసుకుని ముందుకు సాగాలని అన్నారు. మండలం నుంచి కానిస్టేబుల్ ఉద్యోగానికి ఆనందనియమని కానిస్టేబుల్ ఉద్యోగంతోనే ఆగకుండా పై స్థాయి ఉద్యోగాలకు కూడా ప్రయత్నం చేసి విజయం సాధించాలని వారిని ప్రోత్సహించారు. ప్రస్తుత కాలంలో ఉద్యోగాలకు అదిక పోటి ఉన్నప్పటికీ ఈ పోటీలో నెగ్గి ఉద్యోగం సాధించిన అభ్యర్థులను వారిని కనిపెంచిన తల్లిదండ్రులను కూడా అభినందించారు. అనంతరం పంచాయతీ పారిశుద్ధ్య కార్మికుడు ఈసం గోపయ్య ప్రమాదవశాత్తు మృతి చెందిగ వారి కుటుంబానికి తన



వంతు ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ పార్టీ ప్రచార కార్యదర్శి ప్రవీణ్ , సిరినోముల శ్రీను,నరెడ్ల శ్రీను,టీఎస్ నాయుడు, బబ్బులు, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

## బాబుకు మెరుగైన వైద్యం అందించాలి..

**టిడిపి రాష్ట్ర ఎస్టీ సెల్ ప్రధాన కార్యదర్శి చందా మధు**

**కరకగూడెం, అక్టోబర్ 14 (మనం న్యూస్):** తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చంద్రబాబు అక్రమ అరెస్టుకు, వారి ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందుతూ నిరసనగా హైదరాబాదులో మియాపూర్ మెట్రో దగ్గర ఐటి ఉద్యోగులు శాంతియుతంగా నిరసన తెలుపుతున్న క్రమంలో వారిపై దాడి చేసినటువంటి విధానాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని, బాబుకు మెరుగైన వైద్యం అందించాలని తెలుగుదేశం పార్టీ ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి చంద మధు డిమాండ్ చేశారు. టిడిపి జాతీయ అధికార ప్రతినిధి జ్యోష్ణ పై పోలీసులు ప్రవర్తించిన తీరుపై తీవ్రంగా ఖండిసు_్తన్నామని అన్నారు. వారిని అరెస్టు చేయడం తగదని, చంద్రబాబు ఆరోగ్య పరిస్థితిపై ప్రతి ఒక్కరి మదిలో ఆందోళన ఉందని, దీనిపై ప్రతి ఒక్కరూ ఏదో ఒక రూపంలో నిరసన తెలుపుతున్నారని పేర్కొన్నారు. బాబుకి ఆరోగ్యరీత్యా ఏదైనా జరిగితే తెలుగు ప్రజల ఆగ్రహం పాటు 60 లక్షల మంది టిడిపి కార్యకర్తల ఆగ్రహం చవి చూడవలసి ఉంటుందని ఆయన అన్నారు. బాబు ఆరోగ్యం విషయంలో కేంద్ర ప్రభుత్వం కలగ చేసుకోవాలని కోరారు. తక్షణమే మెరుగైన వైద్యం అందించడానికి జైలు శాఖ అనుమతి ఇవ్వాలని వారిని ప్రైవేట్ హాస్పిటల్కు తరలించాలని ఆయన డిమాండ్ చేశారు.



## ఏ ఎన్ ఎం భౌతికకాయాన్ని సందర్శించిన జిల్లా వైద్య అధికారిణి



**చర్ల, అక్టోబర్ 14 (మనం న్యూస్):** రోడ్డు ప్రమాదంలో మరణించిన రెండవ ఏఎన్ఎం సోడి కృష్ణవేణి భౌతికకాయాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శిరీష సందర్శించి నివాళులర్పించారు. మండలంలోని ఉప్పరిగుడం గ్రామానికి చెందిన కృష్ణవేణి (38) సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలోని పెద్ద మిడిసిలేరు ఆరోగ్య ఉప కేంద్రంలో రెండవ ఏఎన్ఎం గా పనిచేస్తున్నారు.. విధి నిర్వహణలో భాగంగా బుధవారం పెద్దమిడీసీలేరు లో వ్యాక్సినేషన్ వేసి తిరిగి సత్యన్నారాయణ పురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో అప్పగించి తన భర్తతో కలిసి ద్విచక్ర వాహనంపై ఇంటికి వెళ్తున్నారు. ఈ క్రమంలో కలివేరులో ఆటోను తప్పించబోయి ద్విచక్ర వాహనం అదుపుతప్పి కింద పడింది. వెనుక కూర్చున్న కృష్ణవేణికి తలకు బలమైన గాయాలు తగిలాయి. ఆమెను సత్యనారాయణపురం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం అక్కడి నుంచి భద్రాచలం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ఖమ్మం లోని ఓ ప్రైవేటు వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతున్న కృష్ణవేణి శుక్రవారం మరణించింది. విషయం తెలుసుకున్న జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ శిరీష శనివారం మృతురాలి నివాసానికి చేరుకుని కృష్ణవేణి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళులు అర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు . ఈ సందర్భంగా మాట్లాడుతూ విధి నిర్వహణలో కృష్ణవేణి మృతి చెంద టం బాధాకరమని కుటుంబ సభ్యులు అధైర్య పడవద్దని అన్ని విధాలుగా ఆదుకుం టామని తెలిపారు. భౌతిక కాయాన్ని సందర్శించిన వారిలో డాక్టర్ చైతన్య, డాక్టర్ దివ్య నయన, ఏఓ మోహన్, డిపిఎమ్ఓ చింత సత్యనారాయణ వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

## మహాలయ అమావాస్య సందర్భంగా గోశాలకు దాణా వితరణ

**ఖమ్మం, అక్టోబర్ 14(మనం న్యూస్):** శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారి ఆధ్వర్యంలో స్థానిక గొల్లగూడెం లోని ఓమ్ శ్రీకృష్ణ గోశాల భాద్రపద మాసం బహుళ అమావాస్య తిథి పురస్కరించుకొని నగర పెద్దలు, స్థానిక దాల్ మిల్ యజమానులు, గో ప్రేమికులు, సేవా సమితి సభ్యుల ద్వారా సేకరించిన రూ.67,000/-ల విలువగల గోదాణాకు సంభందించిన తవుడు, మినప, పెసర, కంది, బొబ్బర చున్నీ, బెల్లం బాక్సులు, ఆకుకూరలు, కూరగాయలు తదితర వస్తువులను శ్రీ స్థంభాద్రి సేవా సమితి వారు దాతల పక్షాన వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి కన్వీనర్ తూములూరి లక్ష్మీ నరసింహారావు, సభ్యులు పల్లా లింగయ్య, సూరినేటి మల్లేశం, పులిపాటి సంపత్, దేవరశెట్టి రామారావు,పొట్టి ప్రసాద్, వంగవీటి నవీన్, పెనుగొండ రామ్మోహన్ రావు,బొగ్గవరపు నరసింహారావు,బచ్చు నాగరాజు, వంగవేటి శ్రీనివాస రావు, పబ్బతి ప్రదీప్, కొదుమూరి సురేష్, కటకం భాస్కర్, గజ్జి సూర్యనారాయణ, ఇద్దిగాని నాగేశ్వరావు, చల్లా రమేష్, సుంకర యల్లారావు, సిరికొండ వెంకటేశ్వర్లు, గోదేసి రమణ, వేముల కృష్ణ, మోతుకూరి భద్రయ్య, వెంకట రెడ్డి, గోశాల భాద్యులు శ్రీ ఓం నారాయణ ఖండేల్వాల్, కేసా హనుమంతరావు, చైన్సింగ్ రాజపురోహిత్ దాతల పేరున గోపూజలు చేయించి, దాతలందరకు ధన్యవాదములు తెలిపారు.



## రేగళ్ల గ్రామపంచాయతీలో ఆయుర్వేదిక్ వైద్య శిబిరం

### వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

### ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి

**కరకగూడెం, అక్టోబర్ 14(మనం న్యూస్):** ప్రభుత్వ ఆయుర్వేదిక్ వైద్యాధికారి కుమారస్వామి అధ్వర్యంలో ఉచిత ఆయుర్వేద వైద్య శిబిరం రేగళ్ల గ్రామ పంచాయతీలోనీ మర్రి మొదలు పడిగాపురం గ్రామంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 80 మంది రోగులను పరీక్షించి మందులు పంపిణి చేయడం జరిగింది అని ఆయన తెలిపారు. సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని కాచి చల్లార్చిన నీటిని త్రాగాలని ప్రజలకు సూచించారు. పురాతన కాలం నుండి వస్తున్న వైద్యం ఆయుర్వేదిక్ వైద్యం అని ప్రతి ఒక్కరూ ఆయుర్వేదిక్ వైద్యం చేయించుకోవాలని ప్రభుత్వం అన్ని రకాల జబ్బులకు మందులు అందిస్తుందని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎంఎన్ఓ శ్రీనివాసరావు, వైద్య సిబ్బంది ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షులుగా చందా వర ప్రసాద్

**పినపాక, అక్టోబర్ 14(మనం న్యూస్) :** పినపాక మండలం మల్లారం గ్రామానికి చెందిన చందా వర ప్రసాద్ ను యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడిగా నియమించినట్లు యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి ధనసరి సూర్య, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పోతిరెడ్డి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శనివారం మణుగూరు లో నియామకపత్రాన్ని వారు అందజేశారు. ఈ సందర్భంగా చందా వరప్రసాద్ మాట్లాడుతూ పినపాక యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడిగా తనను గుర్తించినందుకు రాష్ట్ర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు శివసేన రెడ్డి, కార్యదర్శి సూర్య లకు కృతజ్ఞతలు తెలిపారు. కేంద్రంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ గెలుపు కోసం కృషి చేస్తానన్నారు.



# మహబూబాబాద్

## కలెక్టర్ ను మర్యాద పూర్వకంగా కలసిన ఎస్పీ

**మహబూబాబాద్, అక్టోబర్. 14(మనం ప్రతినిధి):** మహబూబాబాద్ జిల్లా నూతన ఎస్పీగా భాద్యతలు చేపట్టిన సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ శనివారం ఐ.డి.ఓ.సి లోని కలెక్టర్ చాంబర్ లో కలెక్టర్ కె.శశాంక ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చం అందించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరిగేలా ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా బందోబస్తు ఏర్పాటు చేయాలని కోరారు.





## సీఎం కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి

### ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

**మహబూబాబాద్, అక్టోబర్ 14 (మనం న్యూస్):** సీఎం కెసిఆర్ తోనే తెలంగాణ అభివృద్ధి జరిగిందని మహబూబాబాద్ ఎమ్మెల్యే బానిత్ శంకర్ నాయక్ అన్నారు. శనివారం మహబూబాబాద్ పట్టణంలో 1వ వార్డు ఈదులపూసపల్లి బూత్ కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం సాధించుకున్న తర్వాత తండాలను పంచాయతీలుగా చేసి గ్రామలను అన్నివిధాలుగా అభివృద్ధి చేశారన్నారు. గత 9 సవత్సరాలలో ప్రతి ఒక్కరికి సంక్షేమం అందే విధంగా పాలన సీఎం కెసిఆర్ అందించారని అన్నారు. మరో ఐ దు సవత్సరాలు బి ఆర్ ఎస్ పార్టీని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ డా.పాల్వాయి రాంమోహన్ రెడ్డి ,సీనియర్ నాయకులు మార్నేని వెంకన్న, పార్టీ పట్టణ అధ్యక్షులు గద్దె రవి, యూత్ అధ్యక్షులు యాళ్ల మురళీధర్ రెడ్డి, ఇంచార్జ్ సుధగాని మురళి, కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎంగిలపూల బతుకమ్మ.....

### అంబరాన్నంటిన పూల పండుగ

**గార్ల, అక్టోబర్ 14(మనం న్యూస్):** అశ్వయుజ మాసం భాద్రపద అమావాస్య రోజు నుండి తెలంగాణ ఆడపడుచులు ఎంతో అహ్లాదకరంగా తొమ్మిది రోజులు జరుపుకునే బతుకమ్మ ఉత్సవాలలో భాగంగా మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మను గార్ల గ్రామ పంచాయతీ సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ ఆద్వర్యంలో ఘనంగా నిర్వహించారు. శనివారం స్థానిక శివాలయంలో జరిగిన పూల పండగ డిజే చప్పుల్లతో ఆడపడుచుల యువతల చిన్న పిల్లలు బతుకమ్మ పాటలకు చేసిన నృత్యాలతో అంబరాన్నంటాయి.ఈ కార్యమంలో సర్పంచ్ అజ్మీర బన్సిలాల్ తోపాటు ఉప సర్పంచ్ కందునూరి ఉమా మహేశ్వరావు, వార్డు సభ్యులు తోడేటి శ్రీనివాస్, ఈఽ కుమారస్వామి, బిల్ కలెక్టర్ కిషోర్ పట్టణ మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ

### ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్

**మహబూబాబాద్, అక్టోబర్ 14(మనం ప్రతినిధి):** ప్రశాంతమైన వాతావరణంలో ఎన్నికల నిర్వహణ జరుగుతుందని జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ అన్నారు. శనివారం రాబోయే శాసన సభ ఎన్నికల దృశ్య మహబూబాబాద్ జిల్లా పోలీస్ కార్యాలలో అంతర్ జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఎస్పీ మాట్లాడుతూ అంతర్ జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులు వాహనాల రాకపోకలు గురించి ఆయా జిల్లాల ఎస్పీలతో చర్చించారు.ఎన్నికల నేపథ్యంలో ములుగు మహబూబాద్ జిల్లా సరిహద్దుల్లో మావోయిస్టుల నుంచి ఇలాంటి అవంచానియా సంఘటనలు జరుగకుండా పటిష్టమైన నిఘా మరియు పోలీస్ గస్తి ఏర్పాట్లపై చర్చించారు. 50వేల రూపాయల కంటే ఎక్కువ మొత్తంలో నగదు రవాణా మద్యం ఇతర మాదకద్రవ్యలు నియంత్రణ కోసం సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులలో



నిర్వహణపై తనిఖీలుపై చర్చించారు.ఈ సమావేశంలో మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సంగా్రం సింగ్ జీ పాటిల్ తోపాటు ములుగు ఎస్పీ గౌస్ ఆలం, ములుగు ఏఎస్పీ అశోక్ కుమార్,ఏటూరునగరంఏ.ఎస్పీ సంకీర్త్ సిరిశెట్టి,మహబూబాబాద్ అడిషనల్ ఎస్పీ జోగుల చెన్నయ్య, మహబూబాబాద్ డీఎస్పీ తీర్థాల సత్యనారాయణ పాల్గొన్నారు.

## ప్రవళికది ఆత్మహత్య కాదు..ప్రభుత్వ హత్య

**గార్ల, అక్టోబర్ 14(మనం న్యూస్):** గడిచిన 9 ఏళ్లలో నిరుద్యోగులకు నిరాశ మిగిల్చి ఆత్మహత్యలు చేసుకోవడానికి కారణం బిఆర్ఎస్ ప్రభుత్వమేనని కాంగ్రెస్ పార్టీ గార్ల మండల కార్య నిర్వాహక అధ్యక్షుడు తాళ్లపల్లి కృష్ణ గౌడ్ ఆరోపించారు. స్థానిక గార్ల మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమావేశాములో మాజీ ఎంపీపీ ముల్కనూరు ఎంపీటీసీ మాలోత్ వెంకట్ లాల్, జాతీయ శ్రీ శక్తి అవార్డు గ్రహీత శంషాద్ బేగంతో కలిసి మాట్లాడుతూ ప్రవల్లికది ఆత్మహత్య కాదని ప్రభుత్వం చేతకానితనానికి పరీక్షలు సరిగ్గా నిర్వహించలేక రాత్రి పగలు కష్టపడి నిరుపేద కుటుంబాలలో నుంచి వచ్చిన విద్యార్థులు పరీక్షలు వాయిదా వేయడంతో నిరాశ చెంది ఆత్మహత్య చేసుకోవడం జరిగిందని ఇది ఖచ్చితంగా ప్రభుత్వ హత్య అని ఆరోపించారు. రాష్ట్రంలో సంవత్సరానికి 2 లక్షల ఉద్యోగాలు ఇస్తానని మాట ఇచ్చిన ఈ ప్రభుత్వం టీఎస్పీఎస్సీ నిర్వహణ చేతగానితనం రాష్ట్ర ప్రభుత్వ నిర్లక్ష్యం వల్లనే నిరుద్యోగుల ఆత్మహత్యలకు కారణాలనీ వారు అన్నారు.



నిరుద్యోగ యువత ఎవరు అధైర్య పడాల్సిన అవసరం లేదనీ రాబోయే 50 రోజుల తర్వాత కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ హయాంలో ప్రతి నిరుద్యోగికి కాంగ్రెస్ పార్టీ న్యాయం చేస్తుందని విద్యార్థులు అందరూ ధైర్యంగా ఉండాలని వారు కోరారు, ఈ సమావేశంలో మండల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దీకొండ రాము, ఎస్సీ సెల్ జిల్లా నాయకులు బాపనపల్లి సుందర్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు ఎద్దు రవి, మైనార్టీ సెల్ మండల నాయకులు ఎండి హకీమ్, నాని గౌడ్ తదితరులు పాల్గొన్నారు

## తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక 'బతుకమ్మ'

### నెమరుగొమ్ముల శైలారావు : సాంప్రదాయ బద్ధంగా ఆడి పాడిన మహిళలు

**పెద్దవంగర, అక్టోబర్ 14(మనం న్యూస్):** తెలంగాణ అస్తిత్వానికి ప్రతీక బతుకమ్మ పండుగ అని నెమరుగొమ్ముల శైలారావు అన్నారు. శనివారం మండలంలోని గ్రామ గ్రామాన సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయిన బతుకమ్మ పండుగను అంగరంగ వైభవంగా ఆడపడుచులు నిర్వహించుకున్నారు. మండలంలోని వడ్డేకొత్తపల్లిలో మాజీ మంత్రి యతిరాజారావు మనుమరాలు నెమరుగొమ్ముల శైలారావు బతుకమ్మతో సాంప్రదాయ బద్ధంగా మహిళలందరితో కలిసి ఆడి పాడారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో భాద్రపద మాసంలో వచ్చే ఎంగిలిపూల బతుకమ్మ (పెతరమావాస్య) పండుగను ఆడపడుచులందరూ





ఎంతో భక్తి శ్రద్ధలతో, రంగురంగుల పూలను పేర్చి ఆ పూల మధ్యలో పసుపు ముద్ద గౌరమ్మను చేర్చి ఎంగిలిపూల బతుకమ్మ నుండి తొమ్మిది రోజులు సద్దుల బతుకమ్మ వరకు మహిళలు గ్రామంలో ఒక దగ్గర చేరి పూల పండుగను భక్తిశ్రద్ధలతో నిర్వహించుకుంటారని అన్నారు. తెలంగాణలో గర్వించదగ్గ పండుగ, సంస్కృతి సాంప్రదాయాలకు నిలువుటద్దం, తెలంగాణ ప్రజల అస్తిత్వం, మహిళలకు గౌరవప్రదమైన పండగ ఒక్క బతుకమ్మ పండగేనని కొనియాడారు. ఈ పండుగలో అధిక సంఖ్యలో ఆడపడుచులు, పాల్గొన్నారు.

## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మంత్రి ఎర్రబెల్లి

**తొర్రూరు, అక్టోబర్ 14 (మనం న్యూస్):** మండలంలోని అమ్మాపురం గ్రామానికి చెందిన బూరుగు సత్తయ్య గౌడ్ ఇటీవల అనారోగ్యంతో మరణించారు. వారి కుటుంబాన్ని శనివారం రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీ ఫ్లోర్ లీడర్, తొర్రూరు



జెడ్పీటీసీ మంగళపల్లి శ్రీనివాస్, రైతు సమన్వయ సమితి సభ్యుడు తమ్మెర వీరభద్రరావు, బీఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ముద్దం వీరారెడ్డి, బీఆర్ఎస్ నాయకులు కొత్తూరు రమేష్, కొత్తూరు బ్రహ్మయ్య, తీగల సంజీవరెడ్డి, బూరుగు వెంకన్న గౌడ్, మార్క శ్రీనివాస్ గౌడ్ మరియు బాధిత కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ఘనంగా బతుకమ్మ సంబురాలు

## –బతుకమ్మలు , కోలాటాలతో సంతరించుకున్న పండుగ శోభ

**కురవి, అక్టోబర్ 14 (మనం న్యూస్)**: రాష్ట్రంలో వైభవంగా, ఎంతో ప్రతీకగా పిలవబడే బతుకమ్మ సంబరాలను తొమ్మిది రోజులపాటు ఘనంగా జరుపుకోనున్నారు. మొదటి రోజు ఎంగిలిపూల బతుకమ్మ సంబరాలను శనివారం ఘనంగా నిర్వహించారు. మహిళలంతా తీరొక్క పూలు తెచ్చి రంగవల్లుల వలె బతుకమ్మలను పేర్చి కోలాటాలు, ఆట,పాటలతో బతుకమ్మ పండుగను వైభవోపేతంగా జరుపుకున్నారు. అనంతరం గ్రామ శివారు పెద్ద చెరువులో ఘనంగా నిమజ్జనం చేశారు. రాష్ట్ర సాంప్రదాయలకు తొలి పండుగ గా పిలవబడే ఈ బతుకమ్మ ఉత్సవాలో భాగంగా తొమ్మిది రోజులు పాటు వైభవంగా జరుపుకుంటారు. మొదటిరోజు ఎంగిలిపూల బతుకమ్మగా , రెండవ రోజు ,అటుకుల బతుకమ్మ, మూడవ రోజు ముద్దపప్పు బతుకమ్మ, నాలుగో రోజు నాన బియ్యం బతుకమ్మ, ఐదవ రోజు అట్ల బతుకమ్మ, ఆరో రోజు అలిగిన బతుకమ్మ, ఏడవ రోజు వేపకాయల బతుకమ్మ, ఎనిమిదో రోజు వెన్నముద్దల బతుకమ్మ, తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మగా ఎంతో సాంప్రదాయ బద్ధంగా జరుపుకుంటారు. ₹ ఎంగిలి బతుకమ్మ అని ఎందుకు పిలుస్తారు₹₹భాద్రపదం చివరి రోజు లేదా అశ్వయజ మాసం ముందు రోజు బతుకమ్మ మొదలవుతుంది. బతుకమ్మను పేర్చే టప్పుడు తీసుకొచ్చిన పూల కాడలను చేతులతో తుంచి బతుకమ్మ మధ్యలో పేరుస్తారు, మరి కొందరు కత్తెర తో కాడలను కట్ చేసి పేరుస్తారు .మరికొందరు





నోటితో కొరికి పూలను పేరుస్తారు.అలా చేస్తే తెచ్చిన పూలు ఎంగిలి అయినట్లుగా భావిస్తారు కనుక అప్పటినుంచి ఎంగిలి పూల బతుకమ్మ గా పిలువబడుతుంది. మరి కొంతమంది బతుకమ్మ కోసం ఒక రోజు ముందే పూలు తీసుకొని ఉంచేవారు. ఒకరోజు ముందు తీసుకొచ్చారు కనుక ఎంగిలిపూలు గా పిలవబడుతుంది. రాష్ట్రంలో పెతర ఆమాస పండుగకు చాలా ప్రాముఖ్యత ఉంది. ఆరోజు ఆత్మ శాంతి కోసం పిండి పదార్థాలు , మాంసపు వంటలు వండి పెద్దలకు పెడతారు. మాంసాహారాలను ఆరగించిన తర్వాత బతుకమ్మను పేరుస్తారు కనుక ఎంగిలి బతుకమ్మగా పిలుస్తారని ప్రతీక ఉంది. తొమ్మిది రోజుల పాటు జరిగే ఈ బతుకమ్మ సంబరాలను ప్రతి గ్రామంలోని ప్రజలంతా ఘనంగా జరుపుకోవడం వల్ల పండగ శోభ సంతరించుకుంటుందని చెప్పవచ్చు.



# తెలంగాణ సంస్కృతీ సాంప్రదాయాలకు ప్రతీక. ....

**మరిపెడ, అక్టోబర్ 14(మనం న్యూస్)**: తెలంగాణ సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టి ప్రతి తెలంగాణ మహిళ సగర్వంగా ఆడుకునే ఆటవిడుపు పండుగ బతుకమ్మ పండుగ ఎంగిలి బతుకమ్మ బాధ్రపద మాసం మహా లయ అమావాస్య రోజు ప్రారంభమై ఎనిమిది రోజులపాటు ఆడపడుచుల నీరాజనాలు అందుకుని తొమ్మిదవ రోజు సద్దుల బతుకమ్మతో సాగిపోయే పండుగ బతుకమ్మ పండుగ. ఈ పండుగను పురస్కరించుకొని శనివారం మున్సిపాలిటీ కేంద్రంతో పాటు మండలంలోని వివిధ గ్రామాలలోని మహిళలు తీరొక్క పూలతో తంగేడు, గుమ్మడి, గునుగు, కట్లబంతి, చామంతి, వంటి పూలతో బతుకమ్మను త్రికోణాకారంలో పే ర్చి అలంకరించి, బతుకమ్మ చుట్టూ చప్పట్లు చరుస్తూ వలయంగా తిరుగుతూ ఒక్కొక్క పువ్వేసి చందమామ ఒక్క జాము ఆయ చందమామ శ్రీలక్ష్మీనీ మహిమలు గౌరమ్మ చిత్రమై పోతున్నమ్మా, తూర్పున తులసి వర్షం కురిసే ఉయ్యాలో పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా అంటూ, పాటలు పాడారు .ఆయా గ్రామాలలో ఆచారాన్ని బట్టి చెరువులు, కుంటలకు తీసుకువెళ్లి సంబరంగా సంధ్యా సమయానికి ముందు ఆడారు .ఆ తరువాత చెరువులలో నిమజ్జనం చేశారు.

# ఎర్రబెల్లి దయాకర్ ఓటమి తప్పదు

**తొర్రూరు, అక్టోబర్ 14 (మనం న్యూస్)**: పాలకుర్తి నియోజకవర్గ ప్రజలు చాలా చైతన్యవంతులని, ఈసారి ఎర్రబెల్లి దయాకర్ రావు ఓటమి తప్పదు అని బీజేపీ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శి కర్ర శ్రీనివాస్ రెడ్డి (కేఎస్ ఆర్) అన్నారు. శనివారం సాయంత్రం తొర్రూరు లో ఇంటింటి కి బీజేపీ,గడప గడపకు బీజేపీ కార్యక్రమం లో భాగంగా పట్టణంలో విస్తృత ప్రచారం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధాని నరేంద్ర మోడీ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ సమగ్రాభివృద్ధి కి ఈ 9 ఏళ్ళలో 9లక్షల కోట్లు కేటాయించి తోడ్పాటు అందిస్తున్నారు అని తెలిపారు.తెలంగాణ రైతుల డిమాండ్ మేరకు జాతీయ పసుపు బోర్డు నిజామాబాద్ కేంద్రంగా ఏర్పాటు చేశారు అని తెలిపారు .సమ్మక్క సారక్క ల పేరుమీదుగా గిరిజన యూనివర్సిటీ ఏర్పాటు చేసి గిరిజనుల జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. ఈ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ తన సత్తా చూపి తెలంగాణా లో బీజేపీ నేతృత్వంలో పేదల ప్రభుత్వం ఏర్పాటు చేయడం ఖాయమని



తెలిపారు.ఈకార్యక్రమంలో బీజేపీ పాలకుర్తి నియోజకవర్గ కన్వీనర్ పూసాల శ్రీమాన్, తొర్రూరు శాఖ అధ్యక్షుడు పల్లె కుమార్, ప్రధాన కార్యదర్శి పైండ్ల రాజేష్, ఎస్టీ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి రాయపురం రాజకుమార్, అర్బన్ మండల నాయకులు జలగం రవి,సిహెచ్.విజయ్ కుమార్ ,నూకల నవీన్, పప్పుశెట్టి సంతోష్, శ్రీనాథ్,గుండా సురేష్,యాకన్న, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.



# బిఆర్ఎస్‌కు భారీ షాక్

## కాంగ్రెస్ పార్టీలోకి భారీగా వలసలు

**తొర్రూరు, అక్టోబర్ 14 ( మనం న్యూస్)**: పాలకుర్తి నియోజకవర్గం తొర్రూరు మండలం కంటేయ్యా పాలెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు సుమారు 70 మంది కార్యకర్తలు పాలకుర్తి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి ఝాన్సీ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జరగబోయే ఎన్నికల్లో ప్రతి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త బూత్ లెవెల్ నుండి పార్టీ ప్రతిష్ఠ కోసం, కృషి చేయాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ ఆరు గ్యారెంటీలను ప్రతి గడపకు చేరవేయాలి అన్నారు. రాబోయే ఎన్నికల్లో తెలంగాణ రాష్ట్రంలో, పాలకుర్తి నియోజకవర్గం లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేయడమే లక్ష్యంగా ప్రతి ఒక్క కార్యకర్త ఒక సైనికుని లాగా పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ మేకల కుమార్,గ్రామ ఇంఛార్జి కొండెం ఉపేందర్ రెడ్డి ఎడ్ల వెంకట్ రెడ్డి,గ్రామ శాఖ అధ్యక్షులు మొకటి వెంకన్న,వార్డ్ మెంబర్ ఉపేందర్ ,మందపురి శ్రీధర్,మంధపురి కుమార స్వామి తదితరులు పాల్గొన్నారు.

# బెల్ట్ షాపుల్లో అక్రమ మద్యం అమ్మితే కఠిన చర్యలు..

## –పలువురు బెల్టు షాపుల యాజమాన్యం పై కెసునమోదు

## –దంతాలపల్లి ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు



**దంతాలపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్)**: దంతాలపల్లి మండలం లో పలు బెల్టు షాపులపై దంతాలపల్లి పోలీస్ ల ఆధ్వర్యం రైడ్ చేసినట్లు ఎస్ఐ సి హెచ్ రమేష్ బాబు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బెల్ట్ షాపులలో రైడ్ చేయగా 20 లీటర్ల మద్యం వాటి విలువ 22000, 45 బీర్లు వాటి విలువ 11250 వేలు మొత్తం విలువ 33250 గల మద్యం సీజ్ చేసినట్లు తెలియజేసారు. నలుగురు బెల్ట్ షాపు యజమానులు చీకటి రామనరసయ్య, చీకటి రమేష్, కటకం జ్యోతి, దుబ్బాకుల అవినాష్, లపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ తెలిపారు. రామంజపురంలో 20 లీటర్ల గుడుంబా సీజ్ చేసి ఒకరిపై అనగా మల్లం వెంకటయ్య పై కేసు నమోదు చేసిట్లు తెలియజేసారు. అక్రమంగా మద్యం అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది వెంకటేశ్వర్లు, భిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న బాల్య మిత్రులు



**దంతాలపల్లి, అక్టోబర్ 14 (మనం న్యూస్)**: మహబూబాబాద్ జిల్లా దంతాలపల్లి మండలం దాట్ల గ్రామానికి చెందిన దివ్యాంగుడు చిత్తలూరి యాకన్న ఇటీవల అకాల మరణంతో వారి కుటుంబ సభ్యులు భార్య పిల్లల్ని పరామర్శించి పదవ తరగతి బాల్య మిత్రులు అందరూ కలసి రు 10 వెలమ ఆర్ధిక సహాయం అందజేసి వారి కుటుంభానికి అండగా నిలిచారు. ప్రార్ధించే పెదవుల కంటే సహాయం చేసే చేతులే గొప్పవి.ఆపద కాలంలో ఆదుకోవడం మానవాళి కర్తవ్యం అని కష్ట కాలంలో చిత్తలూరి యాకన్న భార్య పిల్లలకు,తల్లికి మేమున్నాం అనే భరోసా ఇచ్చారు. ఈకార్యక్రమంలో పదవ తరగతి బ్యాచ్ మిత్రులు ,గుండగాని హరీష్ సంపెట సురేష్ చిర్ర సతీష్, బొర శ్యామ్,జంపాల రమేశ్,కొండ కిరణ్ ,దొరపల్లి యాకన్న తదితరులు పాల్గొన్నారు.